కరీంనగర్ వార్త

మంగళవారం 8, నవంబర్ 2022 | 16 పేజీలు

ఆలయాల్లో



# కార్తీక శోభ

## శివాలయంలో పొటెత్తిన భక్తులు

**జమ్మికుంట, ప్రభాత వార్త:** జమ్మికుంట ఆలయాల్లో కార్తీక శోభ సంతరించుకుంది. కార్తీక మాసం రెండవ సోమవారం సందర్భంగా జమ్మికుంట పట్టణంలోని శివాలయానికి భక్తులు పొటెత్తారు. కార్తీక మాసం ఆ పరమశివుడికి ఇష్టమైన మాసంగా భక్తులు భావించి భారీ సంఖ్యలో ఆ రాజ రాజేశ్వరుని దర్శించుకోవడం కోసం భక్తులు భారీగా తరలించడం కనిపించింది. ఆలయ ప్రాంగణం శివ నామస్మరణతో మారు మోగుతూ ఆలయ ప్రాంగణంలో జమ్మికుంట పట్టణంలోని పలువురు పత్తి వ్యాపారులు భోజనం అలాగే ఉపవాసం ఉన్న భక్తుల కొరకు టిఫిన్ ఏర్పాటు చేశారు. కార్తీక మాసంలో ఉసిరి చెట్టు కింద భోజనం చేస్తే మంచిది అని ఆలయ అర్చకులు మండల్లేముల వేణుగోపాల శర్మ తెలిపారు. అంతేకాకుండా కార్తీక మాసంలో భక్తి శ్రద్ధతలతో ఆ పరమేశ్వరుని పూజిస్తే అంతా మంచే జరుగుతుందని ఆ స్వామివారి కరుణాకటాక్షలకు భక్తులు పాత్రులై ఆ స్వామివారి ఆశీస్సులు పొందాలని ఆయన అన్నారు. భోజనాల వసతులు ఏర్పాటు చేసిన కాటన్ మిల్లుల యాజమాన్యాలకు భక్తులు కృతజ్ఞతలు తెలిపారు. దాదాపు 1000 మంది భక్తులు ఆలయ ప్రాంగణంలో భోజనాలు చేసినట్లు అన్నపూర్ణ సేవా సమితి నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు.

2లో...

## ప్రధాని పర్యటన ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలి



2లో...



రోగులకు అందని ఆరోగ్యశ్రీ

ఆసుపత్రులల్లో కనిపించని వైద్యులు

సెలవు రోజు వచ్చిందంటే అంతే సంగతులు

నాణ్యత లేని ఆహారం అందజేత

పర్యవేక్షణ కరువైన వైనం

ఇబ్బందులు పడుతున్న రోగులు

# చికిత్సలకై ఎదురు చూపులు

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని అర్హులైన ప్రతిఒక్క రోగికి రూపాయి ఖర్చు లేకుండా కార్పోరేట్ అసుపత్రుల వలే వైద్యం అందించాలని ఈ పథకం ఏర్పాటు చేసింది. కాని ఆరోగ్యశ్రీ ఆసుపత్రులో వైద్యులను నియమించుకోక, రోగులకు సక్రమంగా వైద్యం చేయక, చికిత్సకు వచ్చిన రోగుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న సంఘటనలు జగిత్యాల జిల్లాలో తరచు జరుగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. జగిత్యాల జిల్లాలో ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ఐదు ప్రయివేటు ఆసుపత్రులు, ఐదు ప్రభుత్వ ఆసుపత్రులు అనుమతిని పొందినాయి.

2లో...

## ప్రజావాణి దరఖాస్తులకు

# సత్వర పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి



16లో...

# పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలి

- అభివృద్ధిలో రాష్ట్రంలో జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలి
- నగర అభివృద్ధికి కలిసికట్టుగా పని చేయాలి
- మంత్రి గంగుల కమలాకర్

**కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లా అభివృద్ధిలో భాగంగా ప్రారంభించిన ఏ పనిని పెండింగ్‌లో ఉంచకుండా వేగవంతంగా పూర్తి చేయాలని రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో కరీంనగర్ నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి, స్మార్ట్ సిటీ పనులు, గ్రామీణ నీటి సరఫరా, ఆర్ అండ్ బి, పంచాయితీరాజ్, ధాన్యం కొనుగోలు, మన ఊరు మన బడి, ఎలక్ట్రీసిటి, కొత్తపల్లి మున్సిపాలిటి, ఎస్సారెస్పీ, ఫ్లడ్ ఫ్లో కెనాల్, జిల్లా గ్రామీణ అభివృద్ధి, ఇతర అభివృద్ధి పనుల పురోగతిపై జిల్లా కలెక్టర్, ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులతో మంత్రి గంగుల సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ... చరిత్ర గల నగరం కరీంనగర్ అని, తెలంగాణ ఉద్యమానికి తొలిమెట్టుగా ఉందన్నారు.

2లో...



# చికిత్సలకై ఎదురు చూపులు



మొదటి పేజీ తరువాయి...

జగిత్యాల జిల్లా కేంద్రంలో ఆరోగ్య శ్రీ అనుమతి పొందిన ప్రయివేటు ఆసుపత్రులు కొత్తబస్టాండ్ పార్క్ సమీపంలో గీతా అర్థోపెడిక్, జంబిగద్దె ప్రాంతంలో ఏటిఎం మల్టిస్పెషాలిటీ,పాతబస్టాండ్ ప్రాంతలో గల పావని కంటి హస్పిటల్, అలాగే కోరుట్లలో శివసాయి మల్టిస్పెషాలిటి హస్పిటల్, మెట్‌పల్లి లో సాయి సంజీవని ఆర్థో పెడిక్ హస్పిటల్స్ ఉన్నాయి.అలాగే ప్రభుత్వ ఆసుపత్రులు జగిత్యాలలో సివిల్ ఆసుత్రిలో మల్టి స్పెషాలిటీ అన్ని విభాగాలలో వైద్యం అందించగా. ధర్మపురి, రాయికల్, కోరుట్ల, మెట్‌పల్లిలోని కమ్యూనిటి హెల్త్ సెంటర్లలో ఆరోగ్య శ్రీ పథకం ద్వారా రోగులకు సేవలు అందిస్తున్నారు.కాగా గతంలో ఈ ప్రయివేటు ఆరోగ్య శ్రీ అసుపత్రులలో అధిక సంఖ్యలో రోగులకుచికిత్సలు నిర్వహిస్తు ఉండేవారు కాని కొంత కాలంనుండి ఈ ఆసుపత్రులలో వైద్యులను సక్రమంగా నియామకం చేసుకోకపోవడం, వైద్యులు సక్రమంగా ఉండక పోవడం, సెలవు రోజులలో వైద్యులు అందుబాటులో లేకపోవడం,చికిత్సకై వచ్చిన రోగులు వెనుదిరిగిపోవడం,వచ్చిన రోగులకు వైద్యం సక్రమంగా చేయకపోవడం, రోగుల పట్ల దురుసుగా వ్యవహరిస్తున్నట్లు అనేక మంది అరోపిస్తున్నారు. అంతే కాకుండా కొన్ని ఆసుపత్రులలో రోగుల దగ్గర మెడికల్ బిల్ అని 13 వేల నుండి 15 వేల వరకు వసూలు చేస్తుండగా ఎందుకు అని రోగి బందువులు అడిగితే మందులకు ఇవ్వవలసి ఉంటుందని గట్టిగా సమాధానం చెప్పడంతో చేసేది లేక ఇస్తున్నామని రోగి బందువులు పేర్కొంటున్నారు.అలాగే పేషెంటుకు ఇచ్చే టిపిన్,ఆహారం బయట బండ్లమిద,హోటల్స్‌లలో పొట్లాలలో తెచ్చి నాణ్యతలేని ఆహారం ఇస్తున్నట్లు అనేక మంది అరోపిస్తున్నారు. తదితర అనేక కారణాలతో రోగులు ప్రయివేట్ ఆరోగ్య శ్రీ అసుపత్రులకు వెల్లడానికి నిరాకరిస్తున్నట్లు పలువురు పేర్కొంటున్నారు. అంతే కాకుంగా కొన్ని అసుపత్రులలో ఆరోగ్య శ్రీ చికిత్సకై వచ్చిన రోగులను పరీక్షించడానికి ఎక్స్‌రే,రక్త,మూత్ర తదితర పరిక్షలకు డబ్బులు తీసుకుంటున్నట్లు పలువురు పేర్కొంటున్నారు. దీంతో చికిత్సలకై రావడానికి జంకుతున్నారు. కాగా జగిత్యాలలోని గీతా అర్థోపెడిక్ ఆసుపత్రిలో రోజు ఓపి సుమారు 15 నుండి 20 ఉండగా, ఐపి నెలకు 60 నుండి 70 కి చికిత్సలు అందజేస్తున్నారు. అలాగే ఏటిఎం అసుపత్రిలో రోజు ఓపి సుమారు 10 నుండి 12 ఉండగా ఐపి నెలకు 50 నుండి 60 వరకు, కాగా పావని కంటి అసుపత్రిలో ప్రతి రోజు ఓపి సుమారు 15 నుండి 20 ఉండగా, ఐపి నెలకు 50 నుండి 60 వరకు ఉంటాయి. అలాగే కోరుట్ల శివసాయి మల్లిస్పెషాలిటి హస్పిటల్‌లో రోజు సుమారు ఓపి 10 నుండి 15 వరుకు, నెలకు ఐపి 20 నుండి 25 వరకు, మెట్‌పల్లి సాయి సంజీవని అర్థోపెడి ఆసుపత్రిలో రోజు ఓపి 5నుండి 6 కాగా ఐపి నెలకు 10 నుండి 12 వరకు చేస్తుంటారు. అలాగే జగిత్యాల ఏరియా అసుత్రిలో రోజు సుమారు ఓపి ప్రతి రోజు జనరల్‌గా 150 నుండి 200 వరకు ఉండగా అందులో ఆరోగ్య శ్రీ కింద వర్తిస్తున్న రోగులను గుర్తించి చికిత్స నిమిత్తం రిజిస్ట్రేషన్ కు పంపించి చికిత్సకు అనుమతులు పొందుతారు. కాగా సివిల్ అసుపత్రిలో నెలకు ఐపి 200 నుండి 250 వరకు ఆరోగ్య శ్రీ కింద చికిత్సలు చేస్తుంటారు. అలాగే ధర్మపురి, రాయికల్, కోరుట్ల, మెట్‌పల్లి కమ్యూనిటి హేల్త్ సెంటర్‌లలో రోగులు చికిత్సలు చేయించుకోగా నెలకు ఐపి మెట్‌పల్లి 100 నుడి 150, ధర్మపురిలో 20 నుడి 30, కోరుట్ల లో 10 వరకు చికిత్సలు చేస్తున్నారు. కాగా రోగులకు మొదట వైద్యులు రోగిని పరీక్షించి చికిత్సకై ఆరోగ్య శ్రీ సిబ్బందికి తెలుపగా వారు రోగి అధార్ కార్డుతో రిజిస్ట్రేషన్ ఆన్‌లైన్ చేసి ఐపి చికిత్సకై రూం అలాట్ చేస్తారు. ప్రభుత్వ ఆరోగ్య శ్రీ అసుపత్రులలో ఎస్సి,ఎస్టి, మైనార్టి వారికి మాత్రమే పెషేంట్‌తో పాటు ఒక మరో వ్యక్తికి ఉదయం టిపిన్, మద్యాహ్నం భోజనం, సాయంత్రం పెషేంట్‌కు మాత్రమే స్నాక్స్, రాత్రి ఇద్దరికి బోజనం అందజేస్తారు. ప్రయివేటు అసుపత్రులలో ఒక పేషేంట్ కు మాత్రమే ఆహారం అందజేస్తారు. అంతే కాకుండా పేషేంట్‌కు ఇంటికి పోవడానికి రావడానికి బస్సు చార్జీలు ఇవ్వవలసి ఉండగా కొన్ని అసుపత్రులు ఇవ్వడం లేదని అరోపణలు ఉన్నాయి.ఇప్పటికై ఆరోగ్య శ్రీ అనుమతి పొందిన ఆసుపత్రులు పూర్తి స్థాయిలో అన్ని డిపార్ట్‌మెంట్‌లకు చెందని వైద్యులను నియమించుకోని. మెడికల్ బిల్లులు వసూలు చేయకుండా, నాణ్యమైన ఆహారం, పూర్తి స్థాయిలో రోగికి బస్సు చార్జిలు ఇవ్వాలని,అసుపత్రులలో సిబ్బందితో పాటు సరియైన వసతులు ఏర్పాటు చేసి, ఆసుపత్రికి వచ్చిన రోగుల పట్ల నిర్లక్ష్యంగా, దురుసుగా ప్రవర్తించకుండా సక్రమమైన వైద్యం అందజేయాలని పలువులు కోరుతున్నారు.

**వైద్యం సక్రమంగా అందించకపోతే చర్యలు... డా.ధర్మపురి అభిలాష్ ఆరోగ్యశ్రీ కో-ఆర్డినేటర్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా**

ఆసుపత్రులకు ఆరోగ్యశ్రీ పథకం కింద వైద్యం చేయించుకుంటున్న పేషంట్లకు ఆయా ఆసుపత్రులల్లో సక్రమంగా వైద్యం అందజేయాలని, ప్రభుత్వ నిబంధన ప్రకారం డాక్టర్లు ఆసుపత్రిల్లో ఉండాలని,ఓపి చూస్తున్న రోగుల వద్ద రక్త,మూత్ర,ఎక్స్‌రే పరీక్షల ఫీజులు తీసుకోవద్దని,ఎలాంటి మెడిసిన్ బిల్లులు తీసుకోవద్దని నాణ్యమైన టిఫిన్ అందజేయాలని,పూర్తి స్థాయిలో బస్‌చార్జీలు అందజేయాలని,రోగుల పట్ల దురుసుగా ప్రవర్తించవద్దని,ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న ఆసుపత్రిలపై నోటీసులు జారీ చేసి చర్య తీసుకోవడం జరుగుతుందని, రోగులకు ఏమైనా ఇబ్బందులు ఉంటే 8333815971 కు ఫోన్ చేయాలని పేర్కొన్నారు.

# ప్రధాని పర్యటన ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలి

మొదటి పేజీ తరువాయి...

**గోదావరిఖని, ప్రభాతవార్త.**

ఈ నెల 12న భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ జిల్లా పర్యటన సందర్భంగా ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ రామగుండం పోలీస్ కమీషనర్ ఎస్.చంద్రశేఖర్ రెడ్డి, అదనపు కలెక్టర్‌లు వి.లక్ష్మినారాయణ, కుమార్ దీపక్, డిసిపి రూపేష్‌లతో కలిసి ఎన్టీపీసీ స్టేడియంలోని హెలిప్యాడ్,సభ ఏర్పాట్లను రామగుండం ఫర్టిలైజన్స్ అండ్ కెమికల్స్ యూనిట్‌ను పరిశీలించారు. అనంతరం ఎన్టీపీసీ జ్యోతి భవన్‌లో సంబంధిత అధికారులతో ఏర్పాట్లపై సమీక్షించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధాని పర్యటన ఏర్పాట్లను కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్ల మధ్య ఎటువంటి లోటు పాట్లు లేకుండా పకడ్బందీగా చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎఫ్‌సిఎల్, ఎన్టీపీసీ అధికారులు, తహశీల్దార్, తదితరులున్నారు.



# జాతీయ స్థాయి ఆర్చరీ పోటీలకు ఎంపికైన ఆశ్రమ పాఠశాల విద్యార్థి

## మాడవి రాజును అభినందించిన ఉపాధ్యాయులు

**ములుగు, నవంబర్ 7, ప్రభాతవార్త :**

ములుగు మండలంలోని ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాల కొత్తూ_రు రాయినిగూడెంలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థి మాడవి జాతీయ స్థాయి ఆర్చరీ పోటీలకు ఎంపికయ్యారు. అక్టోబర్ 18, 19, 20 తేదీలలో ఐటిడిఏ ఏటూరునాగారం పరిధిలో జరిగిన రాష్ట్ర స్థాయి ఆర్చరీ పోటీలలో పాల్గ్గని తన ప్రతిభను ప్రదర్శించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ నెల 27 నుండి 30 వరకు కిన్నెరసానిలో నిర్వహించబడుచున్న ఇంటర్ సొసైటీ లీగ్ జాతీయ స్థాయి క్రీడల్లో పాల్గొననున్నారు. కాగా జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన రాజును పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. నాగేశ్వర్ రావు ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎన్. రఘుశర్మ, టి. నాగేశ్వర్ రావు, ఎ. శ్యాం కుమార్, పి.డి.వి నారాయణ, కె. లక్ష్మయ్య, ఏ. నారాయణ, పి. శ్యామయ్య, డి. సారయ్య, డి. ప్రతాప్ సింగ్ పాల్గొన్నారు.



# ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

## కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు



**ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:**

ప్రజావాణిలో సమర్పించిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్య క్రమంలో భాగంగా సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో స్థానిక సంస్థల ప్రజల నుండి కలెక్టర్ అర్జీలను స్వీకరించారు. ప్రజావాణి దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా వెంటనే పరిష్కరించాలని తిరస్కరించిన పక్షంలో తిరస్కరణకు గల కారణాలను వివరంగా తెలుపుతూ అర్జిదారులకు తెలియజేయాలని సూచించారు. సోమవారం మొత్తం 98 దరఖాస్తులను అధికారులు స్వీకరించినట్లు ప్రజా కార్యక్రమంలో జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి సమస్యలను వెంటనే పరిష్కరించాలి

## అడిషనల్ కలెక్టర్ వై.వి గణేష్ డీఆర్వో కూతాటి రమాదేవి



**ములుగు, నవంబర్ 7, ప్రభాతవార్త :**

ప్రజావాణిలో ప్రజల నుండి వచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని అడిషనల్ కలెక్టర్ వై.వి గణేశ్, డీఆర్వో కూతాటి రమాదేవి అన్నారు. కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో 35 దరఖాస్తులు రాగా వాటిలో ధరణి భూ సమస్యలు వృద్ధాప్య పింఛన్లు, స్వయం ఉపాధి సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను అడిషనల్ కలెక్టర్, డీఆర్వో స్వీకరించారు. స్వీకరించిని దరఖాస్తులను ఎండార్స్ చేసి ఆయా శాఖల అధికారులకు పంపించారు. ఇప్పటి వరకు పెండింగ్ లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో డిపిఓ వెంకయ్య, సిపిఓ ప్రకాష్, జడ్పీ సీఈఓ ప్రసూనా రాణి, డీఏఓ గౌస్ హైదర్, ఎస్సీ కార్పోరేషన్ ఈడీ తుల రవి తదితరులు పాల్గొన్నారు.

# భక్తుల దీపాలే గుడి లైట్లు



**పర్వతగిరి, నవంబర్ 7, ప్రభాతవార్త**

పర్వతగిరి మండలం కొంకపాక గ్రామంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా ఊరిలో ఉన్న శివాలయంకు పెద్ద ఎత్తున భక్తులు వస్తుంటారు. దాదాపు పది శతాబ్దాల చరిత్ర కలిగిన శివాలయం కావడంతో ఊరు భక్తులే కాకుండా ఇతర ఊర్లలో నుంచి కూడా భక్తులు పెద్ద ఎత్తున వస్తుంటారు. విద్యుత్ కాంతులతో వెలగాల్సిన గుడి బోసిపోయింది. భక్తులు తెచ్చే దీపాలే గుడికి విద్యుత్ కాంతులవుతున్నాయి. కార్తీక పౌర్ణమి అని తెలిసి కూడా కనీసం విద్యుత్ కాంతులు లేకపోవడంతో చీకట్లో భక్తులు ఇబ్బంది పడుతున్నారు. కనీసం సౌకర్యాలు లేవని గ్రామ పంచాయతీ పాలకవర్గంపై మండిపడుతున్నారు.

# స్థల పరిశీలన చేసిన అదనపు కలెక్టర్

పెగడపల్లి - ప్రభాతవార్త :



ధరణిలో ధరఖాస్తుల్లో పరిశీలనలో భాగంగా జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత మండలంలోని వ్యవ సాయ భూమిని తహసీల్దార్ కృష్ణ చైతన్యతో కలిసి పరిశీ లించారు. రైతులతో మాట్లాడి సమస్యను అడిగి తెలుసుకున్నారు. ఆర్ఐ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# భారత్ జూడో యాత్రలో కాంగ్రెస్ నేత అల్లూరి

## -రాహుల్ గాంధీతో పసుపు ధర మద్దతుపై చర్చించిన మహేంధర్‌రెడ్డి

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



కాంగ్రెస్ యువనేత, భావి ప్రధాని రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జూడో యాత్రలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు సోమవారం పాల్గొన్నారు. జుక్కల్‌లో జరిగిన భారత్ జూడో యాత్రలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, రైతు నాయకులు, యువనేత రాహుల్ గాంధీతో పాటు తెలంగాణ కాంగ్రెస్ చీఫ్ రేవంత్‌రెడ్డి, మధుయాస్కీగౌడ్, జీవన్‌రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్‌తో కలిసి అల్లూరి మహేందర్‌రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీతో అల్లూరి మహేంధర్‌రెడ్డి పలు అంశాలపై చర్చించారు. పసుపు పంటకు క్వింటాల్‌కు రూ.15వేలు చెల్లించే విధంగా, పసుపు బోర్డును తక్షణమే ఏర్పాటు చేసే విధంగా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలన్నారు. ఎన్నో ఏళ్ళుగా పసుపు పంటకు సరైన మద్దతు ధర లేక రైతులు అనేక నష్టాలను ఎదుర్కొవాల్సి వస్తుందన్నారు. ఈకార్యక్రమంలో కోరుట్ల కాంగ్రెస్ నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి, కోరుట్ల అధ్యక్షుడు అంజిరెడ్డి, రైతు సంఘ నాయకులు జనార్దన్, సురేందర్‌రెడ్డి, రాజేంధర్, నర్సయ్య, గంగారాంలు పాల్గొన్నారు.

# వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

ఎలిగేడు,ప్రభాతవార్త :

రైతులు తాము పండించిన పంటను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే అమ్ముకోవాలని జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మండి రేణుక ఎలిగేడు ఎంపీపీ స్రవంతి,సింగిల్విండో చైర్మన్ గోపు విజయభాస్కర్‌రెడ్డిలు అన్నారు. ఎలిగేడు మండలం నర్సాపూర్,రాములపల్లి,రేవల్లేవపల్లి,నాగులపల్లి గ్రామాల్లో సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఏ గ్రేడ్ ధాన్యం క్వింటాల్కు 2060 సాధారణ క్వింటాల్కు 2040 మద్దతు ధర ప్రకటించిందని రైతులు మధ్య దళారులను ఆశ్రయించకుండా కొనుక్కులు కేంద్రాల్లోనే తమ ధాన్యాన్ని అమ్ముకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు తంగేళ్ల స్వప్నకుమార్,గోపు విజేందర్‌రెడ్డి,సౌమ్యలతో పాటు టిఆర్ఎస్ నాయకులు,రైతులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన వోరగంటి

శంకరపట్నం, ప్రభాత వార్త:



మండల పరిధిలోని ధర్మారం గ్రామంలో వోరగంటి యువసేన నాయకుల ఆధ్వర్యంలో దేవునూరి రాజయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా సోమవారం తెలంగాణ రాష్ట్ర ఆహార భద్రత కమీషన్ సభ్యులు వోరగంటి ఆనంద్ వారి స్వగృహంలో కుటుంబాన్ని కలిసి పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట టిఆర్ఎస్ నాయకులు, వోరగంటి యువసేన నాయకులు, యువకులు తదితరులు ఉన్నారు.

# విద్యార్థులకు వ్యాధులు రాకుండా టి.డి టీకాలు

ప్రభాతవార్త,గంగాధర



.గంగాధర మండలం కురిక్యాల గ్రామం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు టి.డి. టీకాలు వేసినట్లు గ్రామ సర్పంచ్ మేచినేని నవీన్‌రావు తెలిపారు. పిల్లలకు ఆరోగ్యపరమైన రక్షణ కల్పించేందుకు వ్యాధులు రాకుండా ముందస్తు చర్యలలో భాగంగా టీకాలు వేస్తున్నారని అన్నారు. ఆరోగ్యశాఖ ఆదేశాల ప్రకారంగా పాఠశాలలోని 60మందికి పిల్లలకు వైద్య సిబ్బంది ఈ టీకాలు వేసినట్లు తెలిపారు. ముందస్తు టీకాల వల్ల పిల్లలకు ధనుర్వాతం,కంఠసర్ప వ్యాధులు రాకుండా ఉంటాయని తెలిపారు. ఈకార్యక్రమంలో ఎఎన్ఎం పద్మావతి,విజయ ఆశావర్కర్లు మమత,రాధ తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న రిలే దీక్ష

కోరుట్ల, ప్రభాతవార్త

కార్పోరేట్ వ్యవస్థకు వ్యతిరేకంగా స్వర్ణకార, వ్యాపార, కార్మిక యువజన సంఘాల ఆధ్వర్యంలో స్థానిక పాత మున్సిపల్ కార్యాలయం వద్ద చేపడుతున్న రిలే నిరాహార దీక్ష 9వ రోజుకు చేరింది. పట్టణంలోని పెద్ద ఎత్తున కార్పోరేట్ స్థాయి జ్యువెల్లరి షాపు పెట్టడం ద్వారా స్థానిక వ్యాపారులు తీవ్రంగా నష్టపోతారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే, అధికారులు, పాలక వర్గ సభ్యులు స్పందించి తమకు న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో స్వర్ణకార సంఘం అధ్యక్షుడు ఇందూరి ప్రసాద్, నాయకులు బెజ్జారపు చందు, బెజ్జారపు శ్రీనివాస్, తొగిటి రమేష్, కరుణాకర్, రాజు, లక్ష్మణ్, మారుతిలతో పాటూ స్వర్ణకార సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు టిడి వ్యాక్సిన్

కొడిమ్యాల,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం చెప్యాల గ్రామంలో సోమవారం హెల్త్ వెల్ సెంటర్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో ఈనెల 7 నుండి 19 వరకు 10 సంవత్సరాల నుండి 16 సంవత్సరాల విద్యార్థిని,విద్యార్థులకు టిడి వ్యాక్సిన్ వేయడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఊట్కూరి రాజశేఖర్‌రెడ్డి,ఎంపిటిసి ఊట్కూరి మల్లారెడ్డి,పంచాయితీ కార్యదర్శి రాజకిషన్,హెల్త్ వెల్ వెల్నెస్ సెంటర్ సిహెచ్ఓ డా.హారిక, ఏఎన్ఎం సంయుక్త,ఆశా కార్యకర్తలు సుజాత,అనిత,పాఠశాల ప్రధానోపాధ్యాయులు,అంగన్వాడి టీచర్లు,తదితరులు పాల్గొన్నారు.

# యుపిఎస్ పాఠశాలలో హెల్త్ క్యాంప్

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండలంలోని ఇందుర్తి గ్రామ ప్రాథమిక పాఠశాలలో సర్పంచ్ అంబాల సంధ్యారాణి శ్రీనివాస్ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపు నిర్వహించి పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు దీప్తి రియా టెటనస్ వ్యాక్సిన్ పిల్లలకు వేశారు. ఈ కార్యక్రమంలో బాయమ్మపల్లి సర్పంచ్ తెలుసూరి కొమురయ్య యాదవ్, ప్రధానోపాధ్యాయురాలు రాధా, ఎఎన్ఎం విజయలక్ష్మి, ఆశా వర్కర్ నీరజ, టీచర్స్ పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

# ప్రమాదవశాత్తు పూరిగుడిసె దగ్ధం

మల్లాపూర్ - ప్రభాతవార్త :



మండలంలోని గొర్రెపల్లి గ్రామంలో లంబడి తాండలో ఓ పూరిగుడిసె ప్రమాదవశాత్తు దగ్దమైంది. వివరాళ్లోకి వెళితే లంబాడి తాండకు చెందిన గుగ్లావత్ రాజేశం(27) ఆదివారం వరంగల్ ఆసుపత్రికి వైద్య పరీక్షల నిమిత్తం వెళ్ళి సోమవారం ఉదయం తిరిగి ఇంటికి వచ్చి చూసేసరికి పూరిగుడిసె దగ్దమైంది. కాగా సంఘటన స్థలానికి రెవెన్యూ సిబ్బంది వెళ్ళి పరిశీలించారు. కాగా ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ప్రాణ నష్టం జరగలేదని ఇంటిలో పెట్టుకున్న రూ.10వేల నగదు కాలిపోయిందని, వస్తు సామాగ్రి రూ.30వేల వరకు ఆస్థినష్టం జరిగిందని తెలిపారు.

# జోడో యాత్రలో టిపిసిసి నేత కృష్ణారావు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



పేద ప్రజల కోసం రాహుల్‌గాంధీ చేస్తున్న జోడో పాదయాత్రలో కోరుట్ల నియోజకవర్గ నాయకులు టీపీసీసీ నేత జువ్వాడి కృష్ణారావు, నియోజకవర్గ కార్యకర్తలతో పాల్గొన్నారు. రాహుల్‌గాంధీ చేస్తున్న పాదయాత్రతో దేశంలో పెను మార్పులు రావడం ఖాయమని, రాబోయే ఎన్నికల్లో కేంద్రం, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నట్లు కృష్ణారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, నియోజకవర్గ యువజన అధ్యక్షుడు ఏలేటి మహిపాల్‌రెడ్డి, నాయకులు జనార్ధన్, భాస్కర్‌రెడ్డి, అంజిరెడ్డి, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

**కథలాపూర్‌లో..**

కథలాపూర్ : కాంగ్రెస్ ఎంపీ రాహుల్‌గాంధీ భారతదేశాన్ని ఏకం చేయాలని ప్రతిష్టాత్మకంగా తీసుకున్న భారత్ జోడో యాత్ర జుక్కల్ నియోజకవర్గ పరిధిలోని మద్నూర్ మండలం మెనూర్ బహిరంగ సభకు కథలాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు కాయితి నాగరాజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి.అజీం, నాయకులు తొట్ల అంజయ్య, శిరీషహరిప్రసాద్, లింగాగౌడ్, శ్రీహరి, ధనుంజయ్, దేవారెడ్డి, జలపతి, తిరుపతి, నరేష్, సంతోష్, అర్జున్, శేఖర్, నవీన్, శంకర్, సంజీవ్, రాములు, మొయిన్, రమేష్, రంజిత్, నరేష్, తిరుపతిరెడ్డిలు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్‌తో పాడి గేదే మృతి

శంకరపట్నం, ప్రభాత వార్త:



శంకరపట్నం మండలం కొత్తగట్టు గ్రామంలోని ఓ పాడి గేద ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి మృతి చెందిన ఘటన సోమవారం చోటుచేసుకుంది. గ్రామ స్తులు, పాడి రైతు సర్వ తిరుపతి తెలిపిన వివరాల ప్రకారం.... పాడి గేదెను సోమ వారం ఉదయం స్నానం చేపించి పశువుల కొట్టంలో కట్టివేయగా, నూతనంగా నిర్మిస్తున్న గృహానికి ఉపయోగించే విద్యుత్ వైర్కు విద్యుత్ ప్రవహించి పశువుల పాకలో ఉన్న పాడి గేదెకు తగలడంతో పాడి గేదె అక్కడికక్కడే మృతి చెందిందని, పాడి గేదే విలువ సుమారు 60 నుంచి 80వేల రూపాయల వరకు ఉంటుందని, విద్యుత్ షాక్ కొట్టి పాడి గేదే మృతి చెందిన పాడి రైతు సర్వ తిరుపతిని ఆర్థికంగా ప్రభుత్వమే ఆదుకోవాలని ఎంపిపి ఉమ్మెంతల సరోజన, గ్రామ సర్పంచ్ మోకిరాల కిషన్ రావు, గ్రామస్తులు ప్రభుత్వాన్ని కోరారు.

# దేశానికే ఆదర్శంగా తెలంగాణను నిలుపుతున్న ఘనత సిఎం కెసిఆర్‌దే

**- రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ - ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం**

పాలకుర్తి, ప్రభాతవార్త.



రైతు సంక్షేమంలో దేశానికే ఆదర్శంగా తెలంగాణను నిలుపుతున్న ఘనత సిఎం కెసిఆర్‌దేనని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. సోమవారం పాలకుర్తి మండలం బసంత నగర్‌లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం కెసిఆర్ పాలనలో రైతులంతా రాజులుగా మారుతున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రైతు సంక్షేమ పథకాలు యావత్ దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని అన్నారు. దేశంలోని రైతాంగమంతా రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ పాలనను కోరు కుంటున్నారని అన్నారు. గతంలో పరిపాలన చేసిన టిడిపి, కాంగ్రెస్ ప్రభుత్వాలు వ్యవసాయం దండగ న్నారని, దండగన్న వ్యవసాయిన్న పండుగలా మార్చిన రైతు పక్షపాతి సిఎం కెసిఆర్ అని అన్నారు. రైతులకు సిఎం కెసిఆర్ ఉచితంగా ఇరవై నాలుగు గంటల కరెంట్, రైతు బంధు, రైతు బీమా, సకాలంలో ఎరువులు పంపిణీ, సాగు నీరు అందించి రైతుల ముఖాల్లో ఆనందం నింపుతున్నారని అన్నారు. రైతుల బావుల వద్ద మోటార్లకు మీటర్లు పెట్టి రైతుల నడ్డి విరిచే చర్యలకు పూను కుంటుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వానికి రైతుల నుంచి తిరుగుబాటు తప్పదని అన్నారు. రైతు సంక్షేమమే లక్ష్యంగా పరిపాలన సాగిస్తున్న సిఎం కెసిఆర్‌కు ఎల్లవేళలా రైతులంతా మద్ధతుగా నిలవాలని అన్నారు. కార్యక్రమంలో పాలకుర్తి ఎంపిపి వాల్వ అనసూయ రాంరెడ్డి, వైస్ ఎంపిపి ఎర్రం స్వామి, మార్కెట్ కమిటీ చైర్మన్ అల్లం రాజయ్య, సర్పంచ్‌లు వేణుగోపాల్, దుర్గం జగన్, ఎంపిటిసి దుర్గం కుమార్, మల్లెత్తుల శ్రీనివాస్, ఫ్యాక్స్ చైర్మన్ బయ్యాపు మనోహర్ రెడ్డి, రైతు బంధు సమితి అధ్యక్షుడు కల్లెపు మదన్ మోహన్ రావు, నాయకులు పున్నం సాగర్, మాదాసు అరవింద్ తదితరులున్నారు.

## ఉపాధిహామీ పనులపై గ్రామ సభలో సమీక్ష

వేములవాడరూరల్, ప్రభాతవార్త :



వేములవాడరూరల్ మండలం చెక్కపల్లి గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో పనుల గుర్తింపు కోసం సోమవారం గ్రామసభ నిర్వహించారు. జాతీయ గ్రామీణ ఉపాధిహామీ చట్టం ద్వారా ప్రతి ఆర్థిక సంవత్సరంలో నైపుణ్యం లేని వయోజ నులందరికీ గ్రామీణ కుటుంబంలో పనిని కోరిన వారికి పనిని కల్పించే విధంగా 100 పని దినములు కనీస వేతనం వచ్చేలా ప్రణాళిక ప్రక్రియలో భాగంగా 2023-24 సంవత్సరానికి గాను చెక్కపల్లి గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో పనుల గుర్తింపు కోసం గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎపీవో మల్లయ్య, టిఏ కర్ణాకర్, సర్పంచ్ జైపాల్‌రెడ్డి, ఉపసర్పంచ్ తలారి సురేష్, కార్యదర్శి చందన, అంగన్వాడీ టీచర్స్ అంజలి, పద్మ, వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఫ్రెండ్స్ ఛాంపియన్స్ ట్రోఫి విన్నర్‌గా ఎంసిఎ టీమ్

మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :



పట్టణంలోని డా.బిఆర్.అంబేద్కర్ మినీ స్టేడియంలో గత 20రోజులుగా ఫ్రెండ్స్ ఛాంపియన్స్ ట్రోఫి క్రికెట్ టోర్నమెంట్ జరుగుతుండగా ఇట్టి టోర్నమెంట్‌లో 32లు పాల్గొన్నాయి. సోమవారం నిర్వహించిన ఫైనల్ మ్యాచ్‌లో ముస్లింపుర, ఎంసిఎ టీంలు తలపడగా విన్నర్‌గా ఎంసిఎ, రన్నర్‌గా ముస్లింపుర టీంలు నిలిచాయి. ఇట్టి టోర్నమెంట్ ముఖ్య అతిథులుగా మున్సిపల్ వైస్‌చైర్మెన్ చంద్రశేఖర్‌రావు, కౌన్సిలర్ మన్నెఖాన్‌లు హాజరై విన్నర్, రన్నర్‌లకు ట్రోఫిలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు అత్తర్ జానీ, ఎఐఎంఐఎం పట్టణాధ్యక్షుడు మహ్మద్ అఖిల్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఖాజా ఆజీమ్, ఎండి యాసీన్, మహ్మద్ షకీల్, మహ్మద్ అలీమ్, కలీం, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరమా సహిత సత్యనారాయణస్వామి జాతర

కథలాపూర్, ప్రభాతవార్త

మండలంలోని కలిగోట గ్రామంలో ఘనంగా శ్రీరమా సహిత సత్యనారాయణస్వామి జాతర సోమవారం నిర్వహించారు. ఈ వేడుకల్లో సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ దారావత్ సరోజసీతారాం, ఎంపీటీసీ గంగ దేవేంద్రగంగారెడ్డిలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించగా, ఆలయ పక్షాన ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు విద్యాసాగర్‌రావు, అంబారిపేట్ గ్రామ సర్పంచ్ గోపు శ్రీనివాస్, ఎంపీటీసీ గంగరాజం, నాయకులు రాజ్‌కుమార్, బొమ్మ రాజేశం, నరేష్, తిరుమలేష్, లింగాధర్, గంగాధర్, గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో అన్నప్రాసన

చందుర్తి, ప్రభాతవార్త :



చందుర్తి మండల కేంద్రంలోని అంగన్వాడీ 1వ కేంద్రంలో సోమవారం చిన్నారులకు అన్న ప్రాసన కార్య క్రమాన్ని నిర్వహించారు. అంగ న్వాడీ ఉపా ధ్యాయురాలు రాజూరి భూజ్యోతి అన్నప్రాసన నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ ఉపాధ్యాయురాలు భూజ్యోతి మాట్లాడుతూ అన్నప్రాసన అంటే పుట్టిన శిశువుకు మొట్టమొదటిసారిగా అన్నం ముట్టిం చడం లేదా తినిపించడం అని తెలిపారు. సంస్కారం వలన శిశువుకు ఆయువు ఆరోగ్యం తేజస్సు వృద్ధి చెందుతాయని, పిల్లలకు ఆరు లేక ఎనిమిది లేక పది మాసములందైనను, వర్షాంతమందైనను అన్నప్రాసన చేయాలని పూర్వీకులచే చెప్పబడినదని, అన్నప్రాసన మగ పిల్లలకు సరి నెలలోనూ, ఆడపిల్లలకు బేసి నెలలోనూ చేయుట లోకాచారముగా వస్తుంద న్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విక్కుర్తి లక్ష్మీనారాయణ, ఏఎన్ఎం రమాదేవి, ఉపాధ్యాయులు చంద్రకళ, సాహితీ, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలు

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని వాలీబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి వాలీబాల్ సీనియర్ జట్లకు స్థానిక జూనియర్ కళాశాల మైదానంలో ఆదివారం రాత్రి నిర్వహించారు. ఈ పోటీల్లో 30 పురుషుల జట్లు, 14మహిళల జట్లు పాల్గొనగా, ఈ పోటీల్లో పురుషుల విభాగంలో మొదటి స్థానంలో సిటి హాస్పిటల్ కరీంనగర్ జట్టు, రెండవ స్థానంలో ఎస్ఆర్ఆర్ కళాశాల కరీంనగర్, మహిళల విభాగంలో మొదటి స్థానంలో ఆసిఫ్‌నగర్, రెండవ స్థానంలో ఎండపల్లి జట్లు నిలిచాయి. ఈ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను సెలక్షన్ కమిటీ రాష్ట్ర స్థాయి పోటీలకు సెలక్ట్ చేసి, వీరికి 15రోజుల పాటూ శిక్షణ అందిస్తారని అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు పోతని ప్రవీణ్‌కుమార్, ఎంఏ.బారీలు తెలిపారు. పోటీల్లో గెలుపొందిన జట్లకు మున్సిపల్ చైర్మెన్ అన్నం లావణ్యఅనీల్, కమీషనర్ ఎండి.అయాజ్, సీఐ రాజశేఖర్‌రాజు, ఎస్సై సతీష్‌లు బహుమతి ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా వాలీబాల్ అసోసియేషన్ సెక్రటరీ గిన్నెల లక్ష్మణ్, జిల్లా అధ్యక్షుడు సుధీర్‌రావు, జిల్లా కార్యదర్శి కృష్ణారెడ్డి, సీనియర్ పీఈటీలు వెంకట్‌రెడి గంగాధర్, లక్ష్మీనారాయణ, మురళి, పీఈటీలు విజయ్, రాజు, రవి, శ్రీనివాస్, జ్ఞానేశ్వర్, సాగర్, వేణు, సతీష్ హెరాల్డ్, గీత, మాధురి, సుజాత, అనసూయ, సాహితీ ఆస్పత్రి డైరెక్టర్ సంతోష్, అజంయ్య, ఆకుల రాజేష్, చౌకి రమేష్, బండి మహదేవ్ తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త

## అరుదైన చికిత్సతో బాలుడికి విముక్తి

సుల్తానాబాద్,ప్రభాతవార్త :



సుల్తానాబాద్ మండలంలోని మంచిరామి గ్రామానికి చెందిన వీర భార్గవ్ శివ ప్రసాద్ అనే ఐదేళ్ల వయస్సుగల బాలుడు కిడ్నీలో 13ఎంఎం స్టోన్ రావడంతో పలు ఆసుపత్రులలో చికిత్స చేసినప్పటికీ ఫలితం లేకపోవడంతో ఇతని తల్లిదండ్రులు కరీంనగర్ లోని కాకతీయ హాస్పిటల్ ను ఆశ్రయించారు. ఆస్పత్రి మేనేజ్మెంట్ ప్రతిష్టాత్మకంగా తీసుకొని యూరిన్ బ్లాడర్ కిడ్నీలో స్టోన్ లేసర్ పద్దతితో యూరాలజిస్ట్ డాక్టర్ వివేక్ ఎమ్మెస్, డాక్టర్ జి రాజశేఖర్ లు అరుదైన ఆపరేషన్ చేసి స్టోన్స్ ను తొలగించారు. ఈ రోజుల్లో కిడ్నీలో రాళ్ల రావడం కామన్ అయిపోయాయని, కిడ్నీలో రాళ్ళ కి మామూలుగా కిడ్నీ కి రంధ్రం చేసి ఆపరేషన్ చేయవచ్చు లేదా లేజర్ పద్ధతి ద్వారా చేయవచ్చునని, మూత్ర మార్గం ద్వారా తగ్గించవచ్చు కానీ కిడ్నీకి ఎలాంటి రంధ్రం చేయకుండా 5సంవత్సరాల భార్గవ్ శివప్రసాద్‌కి లేజర్ పద్ధతి ద్వారా కాకతీయ హాస్పిటల్ లో ఆపరేషన్ చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా కరీంనగర్ కాకతీయ ఆసుపత్రి యూరాలజిస్ట్ డాక్టర్ పి వివేక్, ఎంబీబీఎస్,ఎండి, డిఎస్‌బి డాక్టర్ జి రాజశేఖర్, మేనేజ్మెంట్ డైరెక్టర్ మామిడి తిరుపతి లను స్టోన్ నుండి విముక్తి పొందిన వీర భార్గవ్ శివప్రసాద్ తల్లిదండ్రులు వీర సత్యవతిరవీందర్ లు అభినందించి కృతజ్ఞతలు తెలిపారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

చందుర్తి, ప్రభాతవార్త :

చందుర్తి మండలంలో ఆశిరెడ్డిపల్లి, తిమ్మాపూర్, కట్టలింగంపేట గ్రామాలకు చెందిన ముగ్గురు లబ్ధిదారులకు సోమవారం సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను టిఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మ్యాకల ఎల్లయ్య పంపిణీ



చేశారు. ఆశిరెడ్డిపల్లెకు చెందిన దయాసాగర్‌కు రూ.30 వేలు, తిమ్మాపూర్‌కు చెందిన రమేష్‌కు 57 వేలు, కట్టలింగంపేటకు చెందిన పోషయ్యకు 60 వేలు చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లోని నిరుపేదలకు వైద్య సహాయం కోసం ముఖ్యమంత్రి కేసీఆర్, ఎమ్మెల్యే రమేష్‌బాబు సహకారం ఆర్థిక సహాయం చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు లింగంపల్లి కరుణాకర్, ఏనుగుల జమున శ్రీనివాస్, అంచ సుమ శ్రీహరిరెడ్డి, లింగంపేట ఎంపీటీసీ రమేష్‌రావు, నాయకులు బైరగోని రమేష్, భూమయ్య, వెంకట్‌రెడ్డి, దేవరాజు, మహేందర్, ముద్దుసాని వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## టీడీ వ్యాక్సినేషన్ ప్రారంభం

ఎలిగేడు,ప్రభాతవార్త :

విద్యార్థులకు ధనుర్వాతం కంఠసరిపి లాంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా సోమవారం ఎలిగేడు జడ్పిహెచ్ఎస్ జూలపల్లి జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు టీబీ వ్యాక్సినేషన్ టీకాలను ఎంపీపీ రమాదేవి జెడ్‌పిటిసి బొద్దుల లక్ష్మణ్,ఎలిగేడు వైద్యాధికారి నిస్సాక్రిష్టానా లు ప్రారంభించారు. ఎలిగేడు పాఠశాలల్లో 80 మంది విద్యార్థులకు జూలపల్లి పాఠశాలల్లో 42 మంది విద్యార్థులకు వ్యాక్సినేషన్ టీకాలను వేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు బూర్ల సింధుజ,నర్సింగ్‌యాదవ్,ఉపసర్పంచి మహేష్,వైద్యాధికారి డాక్టర్ సంపత్‌రెడ్డి,ఆర్ బిఎస్ కే డాక్టర్ రత్నాకర్,సూపర్వైజర్లు,ఏఎన్ఎంలు,ఆశలు పాల్గొన్నారు.

జగిత్యాల వార్త

# కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :

ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ జగిత్యాల అధ్యక్షులు పత్తిరెడ్డి మహిపాల్‌రెడ్డి అన్నారు. సోమవారం రూరల్ మండలం వెూరవల్లి, లక్ష్మీపూర్, ధర్మారం, అంతర్గాం గ్రామాలలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్‌కుమార్ ఆదేశాల మేరకు ప్రారంభించారు. సిఎం కెసిఆర్ రైతుల సంక్షేమం కోసం ఎంతగానో కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కేంద్రాల ద్వారా రైతులు పండించిన ధాన్యాన్ని క్వింటాల్‌కు వరిధాన్యం ధర గ్రేడు ఏ రూ.2060/-లు, సాధారణం రూ.2040/-



ప్రభుత్వం మద్దతు ధర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘం వైస్ చైర్మన్ సురేంధర్, రైతు బంధు నాయకులు రవీంధర్‌రెడ్డి, సిఈఓ గాజెంగి వేణు, సర్పంచ్‌లు చెరుకు జాన్, బొల్లె సత్తమ్మ, బోనగిరి నారాయణ, బుర్ర నారాయణ, అంకం మమత సతీష్, ఎంపి టిసిలు శ్రీనివాస్, భూమరెడ్డి, గిద్దె శంకర్, చిత్తరి శ్రీనివాస్, సంఘం పాలకవర్గ సభ్యులు ఏలేటి రాజిరెడ్డి, నీలం లక్ష్మి నర్సయ్య, ఉప సర్పంచ్ మ్యాడవేని రామ్మోహన్, బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు టి. రాజిరెడ్డి, వార్డు మెంబర్లు కుర్మా తిరుపతి, నాయకులు రాజిరెడ్డి, లింగారెడ్డి, రైతులు తదిరతులు పాల్గొన్నారు.

## నేడు గొల్లపల్లి మండలంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

గొల్లపల్లి,ప్రభాతవార్త :

రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలోని వివిధ గ్రామాల్లో వానాకాలం-2022 వడ్ల కొనుగోలు కేంద్రాలను నేడు గొల్లపల్లి ప్యాక్స్ చైర్మన్ డా. సుంకిసాని రాజసుమన్‌రావు ఆధ్వర్యంలో ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమానికి ఎంపిపిలు, జెడ్పిటిసి, సర్పంచులు, ఎంపిటిసిలు, గొల్లపల్లి ప్యాక్స్ డైరెక్టర్‌లు, రైతులు, రైతు నాయకులు, మండల వివిధ పార్టీ నాయకులు, సివిల్ సప్లై అధికారులు, మార్కెటింగ్ శాఖ అధికారులు, జిల్లా అధికారులు సకాలంలో హాజరై కార్యక్రమం విజయవంతం చేయగలరని ప్యాక్స్ చైర్మన్ రాజసుమన్ రావు పేర్కొన్నారు. ఉదయం 8:30 గంటలకు ఈ కార్యక్రమం ఎఎంసి గొల్లపల్లి, పిపిసిలు గుంజపడుగు, అగ్గిమల్ల, గంగదేవిపల్లి, రాఘవ పట్నం, ఇబ్రహీంనగర్, రాపల్లి, ఇస్రాజ్‌పల్లి, నందిపల్లి, గంగాపూర్, శెకల్ల, గుట్టలపల్లి, వెనుగుమట్ల, అబ్బాపూర్, గ్రామాల్లో నేడు వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించనున్నారు.

## ప్రశాంతంగా ఫుడ్ సేఫ్టీ అధికారి పరీక్ష

రామగిరి, నవంబర్07, ప్రభాతవార్త



మండలంలోని మంథని జేఎన్‌టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన ఫుడ్ సేఫ్టీ అధికారి పరీక్ష ప్రశాంతంగా ముంగిసింది. వివరాల్లోకి వెళ్ళితే రామగిరి మండలంలోని మంథని జేఎన్‌టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం తెలంగాణ పబ్లిక్ కమీషనర్ ఆధ్వర్యంలో జరిగిన ఫుడ్ సేఫ్టీ అధికారి పరీక్షకు రెండు సెషన్స్‌లో నిర్వహించగా మొత్తం అభ్యర్థులు 97మంది హాజరైయారు. కాగా రెండో సెషన్స్‌లో నలుగురు అభ్యర్థులు సమయం దాటిన తార్వత హాజరు కావడంతో అనుమతించలేదని వైస్ ప్రిన్స్‌పాల్ చెరుకు శ్రీధర్ రెడ్డి తెలిపారు. కాగా పరీక్ష రాయడంకు వచ్చిన అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లను చేశారు. అదే విధంగా పరీక్ష నిర్వహణ కేంద్రం వద్ద రామగిరి పోలీసులు బందోబస్తును ఏర్పాటు చేశారు.

## కారుణ్య నియామక పత్రాల అందజేసిన జీయం టీవి రావు

నవంబర్07, ప్రభాతవార్త

మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3 ఏరియాలో విధులు నిర్వహిస్తూ ఇటీవలే ఆన్‌ఫిట్ అయ్యిన తొమ్మిది మంది కార్మికుల కుటుంబ సభ్యులకు కారుణ్య నియామక పత్రాలను జీయం తన్నీరు వెంకటేశ్వరరావు (టీవిరావు) అందించారు. వివరాల్లోకి వెళ్ళితే సోమవారం రామగిరి మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3 ఏరియాలో విధులు నిర్వహిస్తూ ఇటీవలే ఆన్‌ఫిట్ అయ్యిన తొమ్మిది మంది కార్మికులు కుటుంబ సభ్యులకు కారుణ్య నియామక పత్రాలను జీయం తన్నీరు వెంకటేశ్వరరావు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు నిత్యం క్రమం తప్పకుండా విధులకు హాజరైతూ, క్రమశిక్షణతో పాటు రక్షణలు పాటిస్తూ విధులు నిర్వహిస్తూ సంస్థ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టీబిజీకేఎస్ ఆర్జీ3 ఏరియా ఉపాధ్యక్షులు గౌతం శంకరయ్య, అధికారుల సంఘం అధ్యక్షులు మచ్చగిరి నరేందర్, పర్సనల్ డిజీయం విలాస్ శ్రీనివాస్ పొద్దారు, డివైపిఎం రవీందర్ రెడ్డి, వెంకటేశ్వర్ల తదితరులున్నారు.



## జోడోయాత్రకు తరలి వెళ్ళిన రామగిరి నాయకులు

రామగిరి, నవంబర్07, ప్రభాతవార్త

కాంగ్రేస్ అగ్ర నేత రాహుల్ గాంధీ చేపట్టిన జోడో యాత్రకు రామగిరి మండలంలోని కాంగ్రేస్ నాయకులు, అనుబంధ సింగరేణి కార్మిక సంఘం ఐఎన్‌టీయూసీ ఆర్జీ3, నాయకులు సోమవారం తెల్లవారుజామున



తరలివెళ్లారు. వివరాల్లోకి వేళ్ళితే రామగిరి మండలంలోని మంథని బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షులు తోట్ల తిరుపతి యాదవ్ ఆధ్వర్యలో నాయకులతో పాటుగా ఐఎన్‌టీయూసీ ఆర్జీ3, నాయకులు తరలివెళ్లారు. ఈ సందర్భంగా మంథని బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ మాట్లాడుతూ మంథని ఎమ్మెల్యే (ఏఐసీసీ కార్యదర్శి) దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదేశాలతో కాంగ్రేస్ అగ్ర నేత రాహుల్ గాంధీ చేపట్టిన జోడో యాత్ర విజయవంతం చేయాడానికి వెళ్లడం జరుతుందన్నారు. అనంతరం యాత్రకు బయలుదేరారు. యాత్రకు వెళ్లిన వారిలో మండల అధ్యక్షులు తోట చంద్రయ్య, ఎంపీటీసీలు కొప్పుల గణపతి, చిందం మహేష్, ఐఎన్‌టీయూసీ ఆర్జీ3, ఉపాధ్యక్షులు కోట రవీందర్ రెడ్డి, ఫిట్ సెక్రటరీలు ఉయ్యాల కుమార్‌స్వామి గౌడ్, మందల కొమురయ్య, తదితరులు కాంగ్రేస్ నాయకులు, ఐఎన్‌టీయూసీ నాయకులు అధిక సంఖ్యాలో తరలివెళ్లారు.

## ఉపాధిని సద్వినియోగం చేసుకోవాలి

: తిమ్మరాజు శరత్

రామగిరి, నవంబర్07, ప్రభాతవార్త



ఉపాధి హామీ పథకంలో జాబ్‌కార్డు కలిగిన గ్రామంలోని ప్రతి ఒక్కరు ఉపాధిని సద్వినియోగం చేసుకోవాలి జిల్లా అంబుడ్స్‌పర్సన్ తిమ్మరాజు శరత్ అన్నారు. వివరాల్లోకి వేళ్ళితే సోమవారం రామగిరి మండలంలోని రత్నాపూర్ గ్రామ పంచాయితీ కార్యలయం సర్పంచ్ పల్లె ప్రతిమ ఆవరణలో ఉపాధి హామీ పథకంపై అవగహన సదస్సు నిర్వహించగా ఈ సదస్సులో పాల్గోన్న జిల్లా అంబుడ్స్‌పర్సన్ శరత్ మాట్లాడుతూ 23 24 ఆర్థిక సంవత్సరంకు ఉపాధి హామీ పథకంలో చేయాల్సి శ్రీరాంసాగర్ కాలువలో పేడికతీత, ఫాంఫండులు, కంటూరి కందకాలు తదితర పలు పనులను గుర్తించడం జరిగిందన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా ఈ పనులను చేయించడం జరుగుతుందని ప్రతి ఒక్కరు ఉపాధి హామీ పథకంలో జాబ్‌కార్డు కలిగిన గ్రామంలోని ప్రతి ఒక్కరు ఉపాధిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ ఎలాబోయిన మహేష్, గ్రామ సెక్రటరీ, పంచాయితీ సబ్బందిలున్నారు.

## ధర్మశాలకు గోమాతను అందజేత

సుల్తానాబాద్, ప్రభాతవార్త:

సుల్తానాబాద్ మున్సిపాలిటీలోని పూసాలకు చెందిన స్వర్గీయ వల్స కాంతమ్మవీరేశం జ్ఞాపకార్థం గరుకు స్థంభం వారి కుమారుడు కోడలు వల్స రాణిసతీష్‌కుమార్ గోమాతను సుల్తానాబాద్ యాదవ్‌నగర్‌లోని ధర్మశాస్త్రగోశాల ఫౌండేషన్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో గూడూరి రమేష్‌శర్మ పండితుల ఆధ్వర్యంలో శాస్త్రోపేతంగా గోవితరణ శ్రీధర్మశాస్త్ర గోశాల ఫౌండేషన్ సభ్యులకు అందజేశారు. రమేష్‌శర్మ మాట్లాడుతూ గోదానం, గోమాతకు గో గ్రాసం ఇచ్చినాగాని సకల సంపదలు, అష్టైశ్వర్యాలు సమ కూరుతాయని, గోమాత సేవ చేసుకోవడం ఎంతో అదృష్టమని, గోమాత ఉన్న ప్రతి ఇంటిలో సకల దేవతలు కొలవైతారని, వాటి దీవెన వలన అందరూ బాగుంటారని అన్నారు. పూసాల కు చెందిన తమ్మనవేని లావణ్య సురేష్ కూతురు స్మతిక శ్రీ పుట్టినరోజు సందర్భంగా 1500ల రూపాయల విలువగల గోగ్రాసం, గోమాత వైద్య ఖర్చుల నిమిత్తం 1000రూపాయలు శ్రీ ధర్మశాస్త్ర గోశాల ఫౌండేషన్ కు అందజేశారు. ఈ



సందర్భంగా గోశాలకు సహకరించిన వారికి శ్రీ ధర్మశాస్త్ర గోశాల ఫౌండేషన్ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వలస రాజేశం, తమ్మినేని సురేష్ కుటుంబ సభ్యులు గోశాల అధ్యక్షుడు బండారి సూర్య, ఉపాధ్యక్షుడు మామిండ్ల రాజేష్, ప్రధాన కార్యదర్శి, నూక రాందాస్, ఆలూరి శ్రీనివాస్, దాసరి రాజకుమార్, పూసాల శ్రీనివాస్, బండారి హరిహరన్‌లు పాల్గొన్నారు.

## భారత్ జోడో యాత్రకు తరలిన కాంగ్రెస్ నాయకులు

చందుర్తి, ప్రభాతవార్త :

కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ చేపడుతున్న భారత్ జోడా యాత్రకు చందుర్తి మండల కాంగ్రెస్ నాయకులు తరలివెళ్లారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చింతపంటి రామస్వామి, జడ్పిటిసి నాగం కుమార్ ఆధ్వర్యంలో బస్సులో పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు జోడో యాత్రకు తరలి వెళ్లారు. కార్యక్రమానికి తరలివెళ్లిన వారిలో నాయకులు గొట్టె ప్రభాకర్, పులి సత్యం, దారం చంద్రం, వట్టిమల్ల రవి, నాగరాజు, చంటి ప్రసాద్, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# మెటుపల్లి వార్త

# పట్టుదలతో ఉద్యోగం సాధించాలి

**: పుట్ట మధు**

*రామగిరి, నవంబర్07, ప్రభాతవార్త*

మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3,ఏపిఎల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత శిక్షణ శిబిరంను సద్వినియోగం చేసుకోని పట్టుదలతో ఉద్యోగం సాధించాలని జిల్లా పరిషత్ చైర్మెన్ పుట్ట మధుకర్ అన్నారు. వివరాల్లోకి వెళ్ళితే సోమవారం రామగిరి మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3, ఏపిఎల ఏరియాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత శరీర దారుఢ్య పరీక్షలకు శిక్షణ కార్యక్రమంను ఆర్జీ3,ఏపిఎల జనరల్ మేనేజర్లు తన్నీరు వెంకటేశ్వరరావుతో కలిసి ప్రాంభించిన



ఆయన మాట్లాడుతూ మన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవలే పోలీస్ సబ్ఇన్స్పెక్టర్, కానిస్టేబుల్కు నిర్వహించిన రాత పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులకు నేటి నుంచి ఆర్జీ3, ఏపిఎల సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత శరీర దారుఢ్య పరీక్షలకు శిక్షణను ఇవ్వడం ఆనంద నీయమని అన్నారు. ఈ కార్యక్ర మంలో ఎస్ఓటూ జీయం గుంజపడిగే రఘుపతి, ఏఎంసీ చైర్మెన్ పూదరి సత్యనారాయణ గౌడ్, టీబీజీకేఎస్ ఆర్జీ3 ఉపా ధ్యక్షులు గౌతం శంకరయ్య, ఎంపిపి ఆరేళ్ళి దేవక్క, జెడ్పిటీసీ మ్యాదరబోయిన శారద, అధికారుల సంఘం అధ్యక్షులు మచ్చగిరి నరేందర్, ఆర్జీ3,ఏపిఎల అధికార ప్రతినిధి పర్సనల్ డిజీయం విలాస్ శ్రీనివాస్ పొద్దారు, ఐఈడి డిజీయం చంద్రశేఖర్, సీనీయర్ సెక్యూరిటీ అధికారి ఇనుగాల లక్ష్మినారయణ, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు శెంకేషి రవీందర్, బూస వెంకటేశ్వర్లు, వివిధ నాయకులున్నారు.

## కోనరావుపేట సర్పంచ్,కార్యదర్శి పై జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు

కోనరావు పేట,ప్రభాతవార్త



కోనరావుపేట సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి పై జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేసినట్లు మందాల శ్రీనివాస్, శంకర్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోమవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన ప్రజావాణిలో సర్పంచ్ పోకలరేఖ, పంచాయతీ కార్యదర్శి సాయిల పై జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతిలకు ఫిర్యాదు చేశామన్నారు. గ్రామంలో నూతన భవన నిర్మాణాలకు సెట్ బ్యాక్ తీసుకోకుండా నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు ఇస్తున్నారని అన్నారు. కొందరికి 30 ఫీట్ల రోడ్డు మాత్రమే వదిలిపెట్టి, ఇంటి నిర్మాణాలు తీసుకునేందుకు పర్మిషన్లు ఇస్తున్నారని,మరికొందరికి 50 ఫీట్ల రోడ్డు వదిలి నిర్మాణాలు చేసుకునేందుకు పర్మిషనులు ఇస్తున్నారని ఆరోపించారు. అదేవిధందగా మండల కేంద్రం కావడంతో నిబంధనలను తుంగలో తొక్కి సర్పంచ్, కార్యదర్శిలు ఇష్టారీతిన అనుమతుల ఇస్తున్నారని, భవిష్యత్తులో రోడ్డు వెడల్పు కార్యక్రమం చేసే సమయంలో ఇబ్బందులు తలెత్తుతాయని అన్నారు. అదేవిధంగా మురికి కాల్వల నిర్మాణం లేకపోవడంతో మురికి నీరంతా రోడ్డు మీద పారుతుందనీ అన్నారు. ఇష్టారీతిన అనుమతులు ఇచ్చిన వాటి పై విచారణ చేపట్టి, భవిష్యత్తులో ఇష్టారీతీని అనుమతులు ఇవ్వకుండ చర్యలు తీసుకోవాలనీ వారు డిమాండ్ చేశారు. వారి వెంట స్థానికులు ఉన్నారు.

## ఛలో జుక్కల్ ముగింపు సభలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు శ్రీనివాస్

మెట్పల్లి అర్బన్ - ప్రభాతవార్త :



రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జూడో యాత్ర తెలంగాణ రాష్ట్రంలో కొనసా గుతున్న నేపథ్యంలో జుక్కల్లో సభ ముగింపు సందర్భంగా మాజీ మంత్రి దుద్దిల శ్రీధర్బాబు, ఎమ్మెల్యే జగ్గారెడ్డి, ఎమ్మెల్యే సీతక్కలతో కలిసి పట్టణానికి చెందిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు బెజ్జారపు శ్రీనివాస్ సోమవారం సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బెజ్జారపు శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఆధికారంలోకి రావడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ప్రజలు ఆధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని సభలో తెలుపుతూ పాల్గొన్న ప్రజలందరికి కృతజ్ఞతలు తెలిపారు.

## వైభవంగా కార్తీకమాసం వేడుకలు

మెట్పల్లి - ప్రభాతవార్త :

డివిజన్ కే ంద్రంతో పాటు మెట్పల్లి, ఇబ్రహీంపట్నం, మల్లాపూర్ మండలాల్లో కార్తీక సోమవారం పండగ వేడుకలు సోమవారం వైభవంగా జరిగాయి. పట్టణంలోని శివాలయానికి భక్తులు తెల్లవారుజామున భారీ సంఖ్యలో తరలివచ్చి భక్తి శ్రద్ధలతో కార్తీక దీపాలను వెలిగించి మొక్కులు చెల్లించుకున్నారు. మహిళలు, భక్తులు శివాలయం చుట్టూ ప్రదిక్షణలు చేసి దీపాలతో సందడి చేశారు. శివునికి వేద పండితులు అభిషేకాలు చేయగా అనంతరం పూజారి వేద మండితులు, శాస్త్రికి దీప దానంను భక్తులు చేశారు. మంగళవారం చంద్రగ్రహణం ఉండడం వలన సోమవారం రోజునే కార్తీక పౌర్ణమి వేడుకలు జరుపుకున్నారు. కాగా కార్తీక పౌర్ణమి సందర్భంగా ఆలయం భక్తులతో, నూతన శోభతో కలకలాడగా మహిళలు తమ తమ ఇళ్ళల్లో తులసి పూజలు నిర్వహించి పండుగ వేడుకలు జరుపుకున్నారు.

## విద్యార్థులకు టిడి వ్యాక్సినేషన్

మల్లాపూర్ - ప్రభాతవార్త :



మండలంలోని సిరిపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సర్పంచ్ భూక్య గోవింద్ నాయక్ ఆద్వర్యంలో విద్యార్థులకు టిడి వాక్సి నేషన్ను సోమవారం ఎఎన్ఎంలు చేతికి వేశారు. అలాగే మండలంలోని వెంపల్లి ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు సర్పంచ్ బిట్ల సరోజన ఆధ్వర్యంలో సోమవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది టిడి వాక్సినేషన్ను సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్లు మాట్లాడుతూ పిల్లలకు ధనుర్వాతం, కంఠ సర్పం వ్యాధుల నుండి రక్షణ కల్పించేందుకు టిడి వాక్సిన్ పనిచేస్తుందని తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో వార్డు సభ్యులు మామిండ్ల లావణ్య శేఖర్, హెచ్ఎం వెంకట రమణ, ప్రణీత రాణి, సుధాకర్, సుల్తానా, టి.భాగ్య, ఆశ వర్కర్లు సరిత, హెల్త్ సూపర్ వైజర్ శ్రీనివాస్, ఉపసర్పంచ్ రాజనర్సయ్య, హెచ్ఎం నవీన్, ఎఎన్ఎంలు కోమల, ఆశ కార్యకర్తలు, ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## యాదవ హక్కుల పోరాట సమితి మండలాధ్యక్షుడిగా మహేష్యాదవ్

మెట్పల్లి రూరల్ - ప్రభాతవార్త :



యాదవ హక్కుల పోరాట సమితి మెట్పల్లి మండలాధ్యక్షుడిగా మండలంలోని చింతలపేట గ్రామానికి చెందిన ఘూజనవేణి మహేష్యాదవ్ సోమవారం నియమ కమయ్యారు. ఇట్టి నియమక పత్రాన్ని జిల్లా అధ్యక్షుడు బల్క మల్లేష్ పత్రాన్ని, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎలుక భగవాన్లు మహేష్ యాదవ్కు అందజేశారు. ఈ సందర్భంగా నూతనంగా నియమకమైన మహేష్యాదవ్ మాట్లాడుతూ గొర్రెల కాపరుల హక్కుల కోసం, యాదవ కులాస్థుల సమస్యలపై, సంక్షేమానికి పోరాడుతానని తెలిపారు.

## ఛలో హైదరాబాద్ ప్లెక్సీ ఆవిష్కరించిన కిసాన్ సంఘ్

మల్లాపూర్ - ప్రభాతవార్త :

భారతీయ కిసాన్ సంఘ్ ఆధ్వర్యంలో మల్లాపూర్ మండల కేంద్రంలో



సోమవారం రైతు గర్జన-ఛలో హైదరాబాద్ ప్లెక్సీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర విద్యుత్ ప్రముఖ్ రవి మాట్లాడుతూ ఈనెల 13రోజు హైదరాబాద్లో నిర్వహించే కార్యక్రమానికి భారీ ఎత్తున రైతులు, స్వయం శక్తితో అందరూ ముందుకు రావాలని కోరారు. హాజరయ్యే ఆసక్తి గల వారు ముఖ్యమైన సంఘవాలను సంప్రదించాలని తెలిపారు.

## చిన్నారులకు టీడీ ఇంజక్షన్లు

*రామగిరి, నవంబర్07, ప్రభాతవార్త*



10సంవత్సరాల నుంచి 16సం చిన్నా రులకు (టీడీ) టేటనస్ డిఫ్తీరియా ఇంజక్షన్లు తప్పానిసరి వేయిం చాలని ఆర్ బిఎస్కే వైద్యాధి కారులు కుమార్, వందనలు అన్నారు. వివరాల్లోకి వేళ్ళితే సోమవారం రామగిరి మండలంలోని రత్నాపూర్, నాగేపల్లి, పన్నూరు గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాల్లో చదువుతున్న 10సంవత్సరాల నుంచి 16సం చిన్నారులకు (టీడీ) టేటనస్ డిఫ్తీరియా ఇంజక్షన్లు వేశారు. ఈ సందర్భంగా వారు ఆయా గ్రామాల సర్పంచు పల్లె ప్రతిమ, అల్లం పద్మ, కొండవేణ ఓదేలు యాదవ్లతో కలిస మాట్లాడుతూ ధునుర్వాదం, దగ్గు రాకుండా ఉండేందుకు ఈ ఇంజక్షన్లు పని చేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వేగొలపు సదానందం, వైద్యా సిబ్బంది రాణి, సరోజన, శారధ, శాంత, శిరీష, తదితరులున్నారు.

## వార్త పత్రిక ఎఫెక్ట్

### ఎండిన వృక్షాలు, ప్రమాదకర వృక్షాల తొలగింపు

*రామగిరి, నవంబర్07, ప్రభాతవార్త*

మండలంలోని సెంటీనరీకాలనీ (పన్నూరు) ప్రధాన రోడ్డుకు ఇరుపక్కల ఉన్న ఎండిన భారీ వృక్షం దర్శనమిస్తోందని. ఇది ఎప్పుడు కింద పడునో ఏ ప్రమాదం జరుగునోని స్థానిక ప్రజలు చిన్నచిన్న దుకాణాల సముదాయం నిర్వహించుకునే వారు బిక్కుబిక్కు మంటున్నారని. గత నెల 24న వార్త దినపత్రికలో "ఎండిన భారీ వృక్షం..పడేందుకు సిద్ధం" అనే శీర్షికను ప్రచురించడం జరిగింది. దీంతో సంబంధించిన అధికారులు పారెస్టు అధికారుల సమాచారంతో సోమవారం సెంటీనరీకాలనీ ప్రధాన రోడ్డుకు ఇరువైపుల ఉన్న ఎండిన వృక్షాలతో పాటు, ప్రమాదకర వృక్షాల కొమ్మలను తొలంగించడం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈ ప్రమాదకర ఎండిన



వృక్షాలతో పాటు, ప్రమాదకర వృక్షాల కొమ్మలను తొలంగించడంకు సంబంధిత అధికారులో మాట్లాడి కృషి చేసిన పన్నూరు ఎంపీటీసీ చిందం మహేష్కు రోడ్డుపై ప్రయణికులు పలువురు ధన్యవాదాలు తెలిపారు.

# రైతుల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట

### -నాలుగు గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన ఎంపీపీ

కోనరావుపేట,ప్రభాతవార్త

రైతుల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట వేసిందనీ ఎంపీపీ చంద్రయ్య అన్నారు. సోమవారం కోనరావుపేట మండలంలోని మర్తన్‌పేట, ధర్మారం, మల్కపేట, కొలనూర్ గ్రామాల్లో సింగిల్ విండో కొలనూర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన పంటలకు మద్దతు ధర కల్పించేందుకు సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని అన్నారు.



అందులో భాగంగానే ప్రతి గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేసి, రైతులు పండించిన ప్రతి గింజనూ కొనుగోలు చేస్తున్నారని అన్నారు. అదేవిధంగా రైతులు కేంద్రాలకు ధాన్యం తీసుకవచ్చే సమయంలో తాలు, తేమా చూసుకోని తీసుకోని రావాలన్నారు. కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసు కున్నామని అన్నారు. కేంద్రాల్లో ఏమైనా సమస్యలుంటే రాజకీయం చేయకుండా తమ దృష్టికీ తీసుకవస్తే, పరిష్కారానికి పాటుపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు యమున, గున్నాల అరుణ,లత, వంశీరావు, సింగిల్ విండో చైర్మన్ రామ్మో హన్‌రావు, టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మల్యాల దేవయ్య, ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సతీష్ గౌడ్,డైరెక్టర్‌లు దేవయ్య, రాములు,శ్రీనివాస్, టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

# రేకొండ పల్లగుట్ట క్వారీకి పబ్లిక్ హియరింగ్ వద్దా ?

### గ్రామపంచాయితీ అనుమతులు, తీర్మాణం అవసరం లేదా ? క్వారీకి సంబంధించిన సమాచారం మాకు లేదంటున్న పాలకవర్గం

చిగురుమామిడి, ప్రభాతవార్త

చిగురుమామిడి మండలం రేకొండ గ్రామ శివారులో గతంలో వాసాల రవీందర్ ఏర్పాటు చేయబోయే క్వారీకి ప్రభుత్వ అనుమతులు ఇవ్వవద్దంటూ అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ గారి అధ్యక్షతన జరిగిన పబ్లిక్ హియరింగ్‌లో గ్రామస్థులు, పాలక వర్గం అడ్డుకోవడం వలన నాటి క్వారీకి అనుమతులు ఇవ్వకుండా అగిపోయిన సమాచారం తెలిసిందే. ఇప్పుడు మాత్రం మరో క్వారీ పనులు రేకొండ గ్రామ పల్లగుట్ట పై యథేచ్ఛగా జరుగుతున్నాయి. వ్యాపార పనులు కూడా చురుకుగానే సాగుతున్నాయి. ఇట్టి క్వారీ ఏర్పాటు విషయంపై గ్రామపంచాయితీ అనుమతుల, పాలకవర్గ తీర్మాణంపై ప్రభాతవార్త వివరణ కోరగా తమకు ఎటువంటి సమా చారం లేదని సంబంధిత ప్రజాప్రతి నిధులు, పాలక వర్గం, గ్రామ పంచాయితీ అధికారులు తెలుపు తున్నారు. కేవలం మైనింగ్ శాఖ పర్మిషన్‌తో మాత్రమే నూతన క్వారీ వ్యాపార పనులు జరుపుతున్నట్లు తెలిసింది. ఈ క్వారీ ఏర్పాటుపై ఎటువంటి పబ్లిక్ హియరింగ్, గ్రామపంచాయితీ అనుమతి, పాలకవర్గం తీర్మాణం లేకపోవడం పలు అనుమానాలకు దారి తీస్తుంది. క్వారీ ఏర్పాటు వలన ప్రాంతంలో కాలుష్యం ఏర్పడి శ్వాశకోశ సంబంధిత వ్యాధులు ప్రబలటం, పశువుల, పక్షుల జీవనం దుర్భరం అవడం, పంట పొలాల్లో దుమ్ము చేరి రైతుకు



అపార నష్ట వాటిల్లడం వంటి సమస్యలు తలెత్తు తాయని రేకొండ గ్రామస్థులు ఆరోపి స్తున్నారు. నిఘా పెట్టాల్సిన సంబంధిత అధికారులు, మండల ఉన్నత ప్రజాప్రతినిధుల మౌనం వెనుక ఆంతర్యం ఏమిటని మండల ప్రజలు, రేకొండ పాలకవర్గ సభ్యులు ప్రభాతవార్తతో ఆరోపి స్తున్నారు. అసలు క్వారీ నడుపుకోవటానికి మైనింగ్ శాఖ పర్మిషన్ ఉంటే సరిపోతుందా ? గ్రామ పంచాయితీ తీర్మాణం, అనుమతులు అవసరం అక్కర లేదా అని ప్రశ్నిస్తున్నారు.

## కార్యకర్తలకు అండగా టీఆర్ఎస్ పార్టీ

### -రైతు బీమా పత్రాన్ని అందజేసిన ఎమ్మెల్యే రసమయి

మానకొండూరు,ప్రభాతవార్త :



టీఆర్ఎస్ కార్యకర్తలను పార్టీ కంటికి రెప్పల కాపాడుకుంటుందని రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్,మానకొండూరు ఎమ్మెల్యే డా రసమయి బాలకిషన్ అన్నారు. సోమవారం మండలంలోని కొండప్కల గ్రామంలో నల్లగొండ సంపత్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. రైతు భీమా పథకం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం మృతుడు సంపత్ కు రూ.ఐదు లక్షల భీమా మంజూరు కాగా, సోమవారం ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ బాధిత కుటుంబానికి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటీసీ శేఖర్‌గౌడ్, ఎంపీపీ సులోచన ముద్దసాని శ్రీనివాసరెడ్డి, మండల టీఆర్ఎస్ నాయకులు కడారి ప్రభాకర్, బొల్లం శ్రీనివాస్, నల్లగొండ తిరుపతిగౌడ్, మాడ తిరుపతిరెడ్డి, పంజాల శ్రీనివాస్‌గౌడ్, నెల్లి మురళి శంకర్, పార్నంది కిషన్, రామంచ గోపాల్‌రెడ్డి, పిట్టల మధు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల పట్టణ టిఆర్‌నగర్‌కి కేటాయించిన మైనారిటీ పాఠశాల స్థలం పరిశీలన చేసి,స్థలం పక్కనే భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి పనుల నిమిత్తం ఆటోనగర్,గోదాంల నిర్మాణం కోసం,బుడిజంగాల,ఒడ్డెరాల,క్రైస్తవుల కోసం స్మశానవాటిక స్థలం కోసం ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు సోమవారం వాటి స్థల పరిశీలన చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్.అనంతరం టిఆర్‌నగర్ హిందూ స్మశాన వాటిక నిర్మాణ పనులు నిలిచిపోగా వాటిని పరిశీలించి,టిఆర్‌నగర్‌లో సిసి డ్రైనేజీ నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ చాంద్‌పాషా, రాష్ట్ర వడ్డెర సంఘ అధ్యక్షులు వల్లేపు మొగిలి,రాష్ట్ర బుడిగ జంగాల ఉప అధ్యక్షులు తిరుమలయ్య, తహశీల్దార్ నవీన్, నాయకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :

జగిత్యాల పట్టణంలో ఎల్ఎల్ గార్డెన్స్ వద్ద డ్రైనేజీ నిర్మాణ పనులను పరిశీలించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్,జెడ్పిచైర్‌పర్సన్ దావ వసంతసురేష్,మున్సిపల్ చైర్‌పర్సన్ డా.భోగ శ్రావణిప్రవీణ్.వెంటన బీట్‌బజార్ మున్నూరుకాపు సంఘం అధ్యక్షుడు సమిండ్ల శ్రీనివాస్,కౌన్సిలర్ పద్మావతి,ఎఫ్‌సిఎస్ డైరెక్టర్ పవన్,జంబర్తి శంకర్,తదితరులు ఉన్నారు.






## వరి కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి

ధర్మపురి, ప్రభాతవార్త :



రైతులు పండించిన వరిధాన్యాన్ని వరి కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. ధర్మపురి మండలం జైన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో అదే గ్రామంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని శ్రీకాంత్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు వరి ధాన్యాన్ని విక్రయించే విషయంలో దళారులను నమ్మకూడదని, వరి కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలని పేర్కొన్నారు. అలాగే దమ్మన్నపేట గ్రామంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు సొల్ల భీమయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చిట్టిబాబు, ఏఎంసి చైర్మన్ అయ్యోరి రాజేష్, సహకార సంఘం అధ్యక్షుడు సొల్ల నరేష్, దమ్మన్నపేట గ్రామ సర్పంచ్ పులిశెట్టి మల్లేశం, సహకార సంఘం డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల వద్దకు ఆర్టీసీ

వేములవాడరూరల్, ప్రభాతవార్త :

వేములవాడ రూరల్ మండలంలోని చెక్కపల్లి గ్రామపంచాయతీ పరిధిలో గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలు మరియు ఆర్టీసి సిబ్బంది ప్రజల వద్దకు ఆర్టీసీ అనే కార్యక్రమం చేపట్టారు. ఇందులో భాగంగా అసిస్టెంట్ డిపో మేనేజర్ వర్జిలాల్ మాట్లాడుతూ మీ గ్రామంలోని దివ్యాంగులకు డయాలసిస్ పేషెంట్లకు బస్సు పాస్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. డిసెంబర్ నెలలో పెళ్లిళ్ల బాగా ఉన్నందున ఆర్టీసీ బస్సులు బుక్ చేసుకోవాలని కోరారు.

## అర్హులై డ్రాలో పేర్లు రానివారికి న్యాయం చేయాలి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :



పట్టణంలోని డబుల్ బ్రెడ్‌రూంకు అర్హులై డ్రాలో పేర్లు రాని వారికి సత్వర న్యాయం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శిముషం రమేష్ అన్నారు.సోమవారం సిపిఎం జిల్లా కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ముషం రమేష్ మాట్లాడుతూ డబుల్ బ్రెడ్ రూం లబ్ధిదారులు డ్రాలో పేర్లు రానివారికి న్యాయం చేయాలని అర్‌డివో కార్యాలయం ఎదుట ధర్నాను విజయవంతం చేయాలని అన్నారు.అర్హులైన 900 మందికి డ్రాలో పేర్లు రాలేవని అన్నారు.మూడు నెలలో న్యాయం చేస్తామని హామి ఇవ్వడం జరిగిందన్నారు.ఈ నెల 8న అర్‌డివో కార్యాలయం ఎదుట ఉదయం 10 గంటలకు చేరుకోవాలని అన్నారు.డ్రాలో పేర్లు రానివారు అందరు పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు.ఈ సమావేశంలో కమిటి సభ్యుడు కొడం రమణ, రాజశేఖర్,పోచమల్లు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు స్టడిసర్కిళ్లను సద్వినియోగం చేసుకోవాలి

- లక్ష్యంతో చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలి
- త్వరలో ఎస్సీ,ఎస్టీ,బిసీ,మైనార్టీ స్టడీ సర్కిల్ ఏర్పాటు
- రాష్ట్రంలో 33 స్టడీ సర్కిల్ ఏర్పాటు ముఖ్యమంత్రి ఘనత
- రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** విద్యార్థులు స్టడీ సర్కిళ్లను సద్వినియోగం చేసుకొని ఉన్నత లక్ష్యంతో చదువుకొని ఉన్నత స్థానంను సాధించాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారు.జగిత్యాల జిల్లా కేంద్రలో తెలంగాణ రాష్ట్ర ఎస్సీ స్టడీ సర్కిల్ 5 నెలల ఫౌండేషన్ కోర్సు శిక్షణ (రెండవ బ్యాచ్)న సోమవారం రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి త్వరితగతి నిర్ణయాల వల్లనే నేడు రాష్ట్రంలో స్టడీ సర్కిల్‌ల ఏర్పాటు చేసామని,గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో హైదరాబాద్ స్టడీ సర్కిల్ ఉండేదని అందులో 200 సీట్లకు పోటీ పడుతుంటే తెలంగాణకు 15 శాతం,ఆంధ్ర ప్రాంతానికి 85 శాతం ఉండేది,తెలంగాణ ప్రాంతం చాలా తక్కువ కేటాయింపు జరుగుతుండేది,తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిన తరువాత నేడు జిల్లాకు ఒకటి రెండు చొప్పున ఏర్పాటు చేయడం ముఖ్యమంత్రి ఘనత అని మంత్రి అన్నారు.నేడు 33 జిల్లాలు ఉంటే 33 స్టడీ సర్కిల్ ఏర్పాటు చేయడం జరిగిందని,ఇవే కాకుండా రాష్ట్రంలో హాలో త్వరలో ఎస్సీ,ఎస్టీ,బిసి,మైనారిటీ స్టడీ సర్కిల్ సైతం ఏర్పాటు చేయబోతున్నారన్నారు.ఈ స్టడీ సర్కిల్లను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని,ఒక లక్ష్యాన్ని నిర్ధేశించుకొని చదవడం వల్లనే అనుకున్న లక్ష్యాలు సాధించవచ్చని,ప్రతి ఒక్కరూ హైదరాబాద్ ఎస్సీ స్టడీ సర్కిల్‌ను విద్యార్థులను చూసి ప్రేరణ పొందాలన్నారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత స్టడీ సర్కిల్‌లు సమూల మార్పులు వచ్చాయన్నారు.రాష్ట్రం ఏర్పడి నూతన జిల్లాలు ఏర్పాటు చేయడం ద్వారా ఉద్యోగ అవకాశాలు పెరిగాయని,తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత 1.32 లక్షల ఉద్యోగాల భర్తీ,నూతనంగా 91 వేల ఉద్యోగ నోటిఫికేషన్ ఇచ్చిన రాష్ట్రం దేశంలో తెలంగాణ మాత్రమేనని అన్నారు.33 జిల్లాలకు మెడికల్ కాలేజీల కేటాయింపు,965 రెసిడెన్షియల్ పాఠశాలలు ఏర్పాటు ఇలా అనేక కార్యక్రమాలు రాష్ట్రంలో చేపట్టడం జరిగిందన్నారు.అలాగే జగిత్యాల స్టడీ సర్కిల్ మొదటి బ్యాచ్‌లో వివిధ పోటీ పరీక్షలకు 463 మంది కోచింగ్ తీసుకోగా అందులో 130 మంది ప్రిలిమినరీ అర్హత సాధించారని,వారికి ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్, జిల్లా జడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్,మున్సిపల్ చైర్‌పర్సన్ డా.భోగ శ్రావణిప్రవీణ్, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.





## పెళ్లి కొడుకుగా ముస్తాబైన లక్ష్మీనర్సింహ స్వామి



**పాలకుర్తి, ప్రభాతవార్త:** ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన దేవుని పల్లి లక్ష్మీనర్సింహ స్వామి శ్రీ దేవి భూ దేవీలు సోమవారం జాతర పరంపరలో భాగంగా పెళ్లి కొడుకు, పెళ్లి కూతుర్లుగా ముస్తాబయ్యారు. వేద పండితులు ఈ నెల 9న జరుగనున్న స్వామి వారి కల్యాణోత్సవంలో భాగంగా సోమవారం నర్సింహ స్వామిని, అమ్మవార్లను పెళ్లి కొడుకు, పెళ్లి కూతురుగా అలంకరించారు. ఇందులో భాగంగానే సోమవారం వేద మంత్రోచ్ఛరణలు, మంగల వాయిద్యాల నడుమ గ్రామంలో శోభయాత్ర నిర్వహించి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి నర్సింహ స్వామిని, శ్రీదేవి భూ దేవిలను కల్యాణానికి సిద్ధం చేశారు. 9వ తారీఖులోగా పెద్ద ఎత్తున దేవుని లక్ష్మీనర్సింహ స్వామి కల్యాణోత్సవం జరుగనుంది.

## భక్తి శ్రద్ధలతో కార్తీక మాస పూజలు



**శంకరపట్నం, ప్రభాత వార్త:** మండల కేంద్రంలో కార్తీక మాసం పురస్కరించుకుని సోమవారం మహిళలు శివారాధన చేస్తూ వైకుంఠ చతుర్దశిని పురస్కరించుకుని పరమశివుడిని స్వామివారిని పూజించి విశేష అభిషేకం, అన్నపూజా, అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్తీక మాసం (పౌర్ణమి) సందర్భంగా మహిళలు ఉపవాసం ఉండి శివారాధనతో కేశవపట్నం శివాలయంలో పూజలు దానధర్మాలు చేసి ఉసిరి చెట్టు కింద మహిళలందరూ ఉసిరి కాయ, పిండి దీపారాధనలో (365) వత్తులు కాల్చి భక్తి శ్రద్ధలతో మహిళలు పూజలు నిర్వహించారన్నారు. ఈ కార్యక్రమంలో పల్లె స్వరూప, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

# వ్యాధుల నివారణకు టిడి వ్యాక్సినేషన్ తప్పనిసరి

- అర్హులైన విద్యార్థులందరికీ వాక్సినేషన్ వేయాలి - జగిత్యాల జిల్లా కలెక్టర్ జి.రవి

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జిల్లాలో ధనుర్వాతం ,కంఠసర్పి వ్యాధుల రక్షణకు వ్యాక్సినేషన్ తప్పకుండా అందించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ జి.రవి అధికారులను ఆదేశించారు.స్థానిక ఐఎంఎ సమావేశ మందిరంలో వ్యాక్సినేషన్ కార్యక్రమంపై సోమవారం జిల్లాస్థాయి అధికారులతో జిల్లా టాస్క్ ఫోర్స్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమంలో భాగంగా ధనుర్వాతం,డిప్తీరియా వ్యాధులు రాకుండా ముందు జాగ్రత్త చర్యగా ఈ నెల 19వ తేది వరకు స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహించి అర్హులైన పిల్లలకు వ్యాక్సిన్ అందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ముఖ్యంగా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో చదువుతున్న 5వ తరగతి(10 సంవత్సరాలు), 10వ తరగతి(16 సంవత్సరాలు),అన్ని రకాల రెసిడెన్షియల్ పాఠశాలలో చదువుతున్న అర్హులైన విద్యార్థులందరికీ వాక్సినేషన్ చేయడంతో పాటు పాఠశాల వెలుపల ఉన్న 10,16 సంవత్సరాల వయస్సుగల పిల్లలకు సమీపంలోని అంగన్వాడీ సెంటర్లలో వ్యాక్సిన్ వేయించాలని తెలిపారు.అన్ని పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయులు 100% వ్యాక్సినేషన్ పూర్తిచేయాలని,ఇందుకొరకు పిల్లలకు,తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని,వ్యాక్సినేషన్ యొక్క ప్రాముఖ్యతను తల్లిదండ్రులకు సమావేశం ఏర్పాటుచేసి తెలియజేయాలని,ప్రార్థన సమయంలో పిల్లలకు టిడి వ్యాక్సినేషన్ యొక్క ప్రాముఖ్యతను




వివరించాలని తెలిపారు. ప్రతి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఒక నోడల్ టీచర్‌ని ఎంపిక చేయాలని వ్యాక్సినేషనుకు కావలసిన సదుపాయాల విషయంలో ముందుండాలని అదేశించారు.ఇట్టి కార్యక్రమంలో జిల్లావైద్య ,ఆరోగ్య శాఖ అధికారి డా.పుప్పాల శ్రీధర్,జిల్లా ఉప వైద్యాధికారులు డా.నీలారపు శ్రీనివాస్,జిల్లా వ్యాధి నిరోధక టీకాల ప్రోగ్రాం డా.ఆకుల శ్రీనివాస్,జిల్లా ఎన్సిడి ప్రోగ్రాం అధికారి డా.సమియుద్దిన్, జిల్లా మాతా శిశు సంరక్షణ ప్రోగ్రాం అధికారి డా.జైపాల్‌రెడ్డి, విద్యాధికారి, సంక్షేమ అధికారి, వసతి గృహాల సంక్షేమ అధికారులు, సమాచార అధికారి,పలు పురపాలక సంఘాల కమిషనర్లు, జిల్లా మీడియా విస్తరణ అధికారి తులసి రమణ,ఆరోగ్య విద్యా బోధకుడు భూమేశ్వర్, జిల్లా సూపర్వైజర్ సత్యనారాయణ పాల్గొన్నారు.

## రైతు సంక్షేమానికి సిఎం కెసిఆర్ పెద్దపీట

- కొనుగోలు కేంద్రాల ద్వారానే మద్దతు ధర - పెద్దపల్లి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్

**ముత్తారం, ప్రభాతవార్త:** రైతు సంక్షేమానికి సిఎం కెసిఆర్ పెద్దపీట వేస్తున్నారని పెద్దపల్లి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు. మండలంలోని హరిపురం గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్ట పడి పండించిన పంటకు ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల ద్వారా మద్దతు ధర కల్పిస్తుందని అన్నారు. రైతులు ఎవ్వరూ కూడా దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. రైతుల కోసం సిఎం కెసిఆర్ అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతూ రైతును రాజుగా మారుస్తున్నారని అన్నారు. రైతులకు రైతు బంధు, రైతు బీమా, ఉచిత కరెంట్, సకాలంలో ఎరువులను అందిస్తున్నారని అన్నారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ఏ గ్రేడ్ ధాన్యంకు 2060 రూపాయలు, బి గ్రేడ్ ధాన్యంకు 2040 రూపాయల మద్దతు ధర అందించడం జరుగుతుందని, రైతులు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపిపి జక్కుల ముత్తయ్య, జడ్పిటిసి చెలుకల స్వర్ణలత అశోక్, మాజీ ఎంపిపి, మండల రైతు బంధు కన్వీనర్ అత్తె చంద్రమౌళి, సర్పంచ్‌ల ఫోరం మండల కన్వీనర్ నూనె కుమార్, సర్పంచ్‌లు వేల్పూరి సంపత్ రావు, నెత్తెట్ల మహేందర్, తుంగాని సమ్మయ్య యాదవ్, అత్తె లలిత, స్రవంతి శ్రీనివాస్, ఎపిఎం పద్మ తదితరులున్నారు.



## అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

- నిర్మాణాలలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి
- అలసత్వం ప్రదర్శించిన అధికారులపై చర్యలు - జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** నాణ్యతతో కూడిన పనులు చెయ్యాలని పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులని,కాంట్రాక్టర్స్‌ను జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ ఆదేశించారు.జగిత్యాల పట్టణంలో టియూఎఫ్ఐడిసి 3 కోట్ల 36 లక్షల నిధులతో చేపడుతున్న బైపాస్ రోడ్ అభివృద్ధి పనులను సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేసిన స్థానిక శాసనసభ్యులు డా.సంజయ్‌కుమార్,మున్సిపల్ చైర్‌పర్సన్ డా.భోగ శ్రావణిప్రవీణ్.ఎమ్మెల్యే మాట్లాడుతూ కరోనా కష్టకాల సమయంలో ఎన్నో ఇబ్బందులతో కూడా జగిత్యాల పట్టణంలో అన్ని రంగాలలో అభివృద్ధి చేశామని,పట్టణంలో ఉన్న చాలా సమస్యలకు పరిష్కారం చేశామని తెలిపారు.ప్రతి పనిలో ప్రతిపక్ష పార్టీ నాయకులు అడ్డుపడుతున్నారని,మేము ఏ అభివృద్ధి పని చేపట్టిన ఓర్వలేకపోతున్నారని,ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. చైర్‌పర్సన్ మాట్లాడుతూ మంత్రి కెటిఆర్,ఎమ్మెల్యే సంజయ్ కుమార్ సహకారంతో పట్టణాన్ని ఎంతో అభివృద్ధి చేసుకున్నామని తెలిపారు. గత ప్రభుత్వాలు ఉన్నప్పుడు పట్టణాల్లో అభివృద్ధి ఎలా ఉందో, టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పట్టణం ఎంత సుందరంగా తయారైందో ప్రజలు అన్ని గమనిస్తున్నారని అన్నారు.తెలంగాణ ప్రభుత్వాన్ని విమర్శించడం, సిఎం కెసిఆర్‌ను తిట్టడమే ప్రతిపక్ష నాయకులు పనిగా పెట్టుకున్నారని ధ్వజమెత్తారు.వీరి వెంట కౌన్సిలర్స్ గుగ్గిల హరీష్, అల్లే గంగసాగర్,నాయకులు వొల్లెపు మోగిలి,కొలగాని సత్యం,ఏఈ అనిల్‌కుమార్, కార్యాలయ సిబ్బంది నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా స్కౌట్స్, గైడ్స్ అవిర్భావ
# దినోత్సవ వేడుకలు

కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త :



కరీంనగర్‌లోని పారమిత పాఠశాలలో సోమవారం జిల్లా స్కౌట్స్, గైడ్స్ అసోసియేషన్ అధ్వర్యంలో స్కౌట్స్, గైడ్స్ అవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలను స్కౌట్స్, గైడ్స్ జిల్లా ఉపాధ్యక్షులు, పారమిత పాఠశాల డైరెక్టర్ హనుమంతరావు పతాక అవిష్కరణ చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ వేడుకల్లో విద్యార్థులు చేసిన కవాతు అందరిని ఆకర్షించింది. ఈ వేడుకలకు హాజరైన స్కౌట్స్, గైడ్స్ అసోసియేషన్ అధికారులను, గైడ్ కెప్టెన్, స్కౌట్స్ మాస్టర్లను, విద్యార్థులను పారిమిత పాఠశాలల అధినేత ప్రసాదరావు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ వినోదరావు, ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్, కవిత, తిరుపతిరావు, స్కౌట్స్, గైడ్స్ కార్యదర్శి కంకణాల రాంరెడ్డి, జిల్లా శిక్షణ కమిషనర్ షరీఫ్, జిల్లా అర్గనైజింగ్ కమిషనర్ సదయ్య, గైడ్ కెప్టెన్ రజిత, స్కౌట్స్ ఇంచార్జి శ్రీను నాయక్, స్కౌట్స్ మాస్టర్లు, సమన్వయ కర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పరామర్శించిన ఎమ్మెల్యే సంజయ్

జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :



జగిత్యాల రూరల్ మండల నర్సింగపూర్ గ్రామానికి చెందిన ఆర్మీ మేజర్ యండి అజీముద్దిన్ తండ్రి ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడగా వారిని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ సోమవారం పరామర్శించారు. వెంట వైశ్య సంఘం అధ్యక్షులు మంచాల కృష్ణ,సర్పంచ్ సరోజన మల్లారెడ్డి, ఎంపిటిసి మహేష్,మాజీ సర్పంచ్ నరేష్,గ్రామశాఖ అధ్యక్షులు గంగారెడ్డి, సీనియర్ నాయకులు తిరుపతి,కుడుకల లక్ష్మణ్,మల్లేషంగౌడ్ పాల్గొన్నారు.

## స్వర్గీయ మాజీ ఎమ్మెల్యే 93వ జయంతి వేడుకలు

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :

మండల కేంద్రానికి చెందిన స్వర్గీయ మాజీ ఎమ్మెల్యే కాల్వ రామచంద్రారెడ్డి 93వ జన్మదిన వేడుకలను సోమవారం రోజున సింగిల్ విండో కార్యాలయం ఆవరణలో ఘనంగా నిర్వహించారు.ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు ఆర్పించారు. ఆయన ఎమ్మెల్యేగా నియోజకవర్గానికి చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూనేటి సంపత్‌కుమార్‌యాదవ్,జెడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి,సింగిల్ విండో చైర్మన్లు చదువు రామచంద్రారెడ్డి,గజవల్లి పురుషోత్తం,సర్పంచ్ ఒరుగంటి కొమురయ్యగౌడ్,డైరెక్టర్లు,రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు నిదానపురం దేవయ్య, నాయకులు కామెడీ వెంకటరెడ్డి,జిన్నా రామచంద్రరెడ్డి,సీఈవో కోలేటి శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు వైద్య పరీక్షలు

చందుర్తి, ప్రభాతవార్త :

చందుర్తి మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో సోమవారం విద్యార్థులకు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య సిబ్బంది వైదనయ పరీక్ష నిర్వహించారు. 10 సంవత్సరాలు గల 5వ తరగతి విద్యార్థులందరికీ ధనుర్వాతం (టెటనస్), కంఠసర్పి(డిఫ్తీరియా) నివారణ కోసం టీడీ టీకాలను వేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు టీడీ టీకాల వల్ల గల ప్రయోజనాలను వైద్య సిబ్బంది వివరించారు. ఈ సందర్భంగా ఏఎన్ఎం రమాదేవి మాట్లాడుతూ ధనుర్వాతం ఒక బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షన్ అని, శరీరంలోని నాడులు, కండరాల మీద దీని ప్రభావం ఉంటుందన్నారు. ఈ వ్యాధి సోకితే సాధారణంగా మింగటానికి ఇబ్బందిగా ఉండడం, దవడ ఎముక బిగుసుకుపోవడం, మెడ కండరాలు శరీరంలోని



ఇతర భాగాల్లోని కండరాలు కూడా బిగుసుకు పోవడం జరుగుతుందన్నారు. పిల్లలు మామూలుగా నడవలేకపోవడం, దవడలో విపరీతమైన నొప్పి ఆరంభమై క్రమంగా శరీరమంతా వ్యాపిస్తుందని, కదలడం లేదా ఎవరైనా తాకడం వల్ల అకస్మాత్తుగా నొప్పి లేదా మూర్ఛ వస్తుందని, ధనుర్వాతం ప్రాణాంతక వ్యాధి అని, అనుమానం కలిగిన వెంటనే ఆసుపత్రికి తీసుకుపోవాలని, శరీరం మీద ఎక్కడైనా గాయం ఉందేమో గమనించాలని, సబ్బు శుభ్రమైన చల్లని నీటిని ఉపయోగించి శుభ్రం చేయాలని, గాయం మీద ఎక్కువ మోతాదులో హైడ్రోజన్ పెరాక్సైడ్ పోయా లని, తల్లిదండ్రులు సీజనల్ అన్ని రకాల వ్యాధుల పట్ల అప్రమత్తమై అవగాహనతో తమ పిల్లల వ్యాధుల పట్ల శ్రద్ధ వహించి డాక్టర్లను సంనరపదించి వైద్య పరీక్షలు జరిపించాలని, నాణ్యమైన ప్రభుత్వ వైద్య సేవలను ఉపయోగించుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది చిరం గాయత్రి, ఆశా వర్కర్లు సుంకపాక లక్ష్మి, మాడపాటి రేణుక, బైరి లత, అంగన్వాడీ ఉపాధ్యా యురాలు భూజ్యోతి ప్రధానోపా ధ్యాయుడు విక్కుర్తి లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

### -సింగిల్విండో వైస్ చైర్మన్ మోహన్

చందుర్తి, ప్రభాతవార్త :



రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని దళారులకు విక్రయించకుండా గ్రామాల్లోని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని, రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని చందుర్తి సింగిల్విండో వైస్ చైర్మన్ పుల్కం మోహన్ అన్నారు. చందుర్తి మండలం మూడపల్లి గ్రామంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం మోహన్ ప్రారంభి ంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ రైతులు ధాన్యాన్ని శుద్ధిచేసి కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందా లన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్విండో డైరెక్టర్ పుల్కం లచ్చయ్య, రైతులు, సింగిల్విండో సిబ్బంది పాల్గొన్నారు.

### రైతు సంక్షేమమే
# ప్రభుత్వ ధ్యేయం

### -రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్, ఎమ్మెల్యే డా రసమయి బాలకిషన్

మానకొండూర్,ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్, ఎమ్మెల్యే డా రసమయి బాలకిషన్ అన్నారు. సోమవారం మానకొండూర్ విశాల సహకా పరపతి సంఘం ఆధ్వర్యంలో ముంజంపల్లి, గంగిపెల్లి, కొండపల్కల, మద్దికుంట, కెల్లేడు, పోచంపల్లి, అన్నారం, మానకొండూర్ గ్రామాలలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ సరమయి బాలకిషన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం గ్రామ గ్రామాన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటీసీ శేఖర్‌గౌడ్, ఎంపీపీ సులోచనశ్రీనివాస్‌రెడ్డి, గ్రామ సర్పంచులు రామంచ గోపాల్‌రెడ్డి, మాసం శాలని సాగర్, పద్మజగన్‌గౌడ్, పృధ్విరాజ్ ఎంపీటీసీ గోపు రవీందర్‌రెడ్డి, గట్టు రజిత శ్రీధర్, మానకొండూరు సొసైటీ



అధ్యక్షులు నల్ల గోవిందారెడ్డి, ఉపాధ్యక్షులు పంజాల శ్రీనివాస్‌గౌడ్, ఎరుకల శ్రీనివాస్‌గౌడ్, కడారి ప్రభాకర్, నల్లగొండ తిరుపతిగౌడ్, బొల్లం శ్రీనివాస్, మూల కర్ణాకర్, బొంగోని రేణుక, రెడ్డి సంపత్‌రెడ్డి, పిట్టల మధు, పార్నంది కిషన్, డైరెక్టర్లు ఎడ్ల.అనంతరెడ్డి, కొమ్ముల కరుణాకర్ రెడ్డి, మీస సత్యనారాయణ, వాల అంజిత్ రావు, ముల్కల సుధారాణికరణ్, మాడ తిరుపతిరెడ్డి, బండి రమ, రొడ్డ మహేందర్, కుర్ర వెంకటస్వామి, టీఆర్ఎస్ నాయకులు రైతులు పాల్గొన్నారు.

**గంగిపల్లి లో టీఆర్ఎస్ సంబరాలు...**

టీఆర్ఎస్ ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి గెలుపు పట్ల సోమ వారం మండల పరిధిలోని గంగిపల్లి గ్రామంలో సంబరాలు నిర్వ హించారు. ఇటీవల మృతి చెందిన బాధిత కుటుంబాలను ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పరామర్శించి సానుభూతి తెలిపారు. ఎమ్మెల్యే వెంట గ్రామ సర్పంచ్, టీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

### ప్రధాన మంత్రి
# పర్యటనను అడ్డుకోవాలి

### - ఆర్ఎఫ్‌సిఎల్ జాబ్స్ మాఫియాపై సిబిఐ విచారణ జరిపించాలి
### - ఎమ్మెల్యే కోరుకంటి చందర్ బాధ్యత వహించి డబ్బులు ఇప్పించాలి
### - సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ డిమాండ్

గోదావరిఖని, ప్రభాతవార్త.

రామగుండం ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ (ఆర్ఎఫ్‌సిఎల్) కర్మాగారంను జాతికి అంకితం చేయడానికి వస్తున్న భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పర్యటనను ప్రజలు అడ్డుకోవాలని సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ పిలుపునిచ్చింది. ఈ మేరకు ఆ పార్టీజిల్లా కమిటీ కార్యదర్శి కె.రాజన్న, జిల్లా కమిటీ నాయకులు ఈ.నరేష్, ఎ.వెంకన్న,




చిలుక శంకర్ తదితరులు ఒక ప్రకటన విడుదల చేశారు. ఆర్ఎఫ్‌సిఎల్ కర్మాగారంలో ఉద్యోగాల పేరుతో భారీ కుంభ కోణం జరిగిందని వారు తీవ్రంగా ఆరోపించారు. అమాయక నిరుద్యోగులను మోసం చేసి మాయ మాటలు చెప్పి కార్మికులు ఒక్కొక్కరి నుంచి కనీసం ఆరు లక్షల రూపాయల నుంచి పన్నెండు లక్షల రూపాయలు ఇలా కోట్లాది రూపాయలు వసూలు చేసి నిరుద్యోగులు ప్రాణాలు తీసుకునే పరిస్థితులు తెచ్చారని వారు అభియోగం చేస్తున్నారు. కాంట్రాక్టు కార్మికులుగా చేసే పనిని అది పర్మినెంట్ ఉద్యోగమని మాయ మాటలు చెప్పారని, ఉద్యోగం పర్మినెంట్ అవుతుందని, ఫ్యాక్టరీ నిర్మించిన క్వార్టర్ ఇస్తారని, పిల్లలకు చదువుకునే స్కూల్ ఉంటుందని, ప్రతి నెల పిఎఫ్ ఇలా అన్ని సౌకర్యాలు కల్పిస్తుందని, ఎన్నో మాయ మాటలు చెప్పి కార్మికులను మోసం చేశారని, ఏడాది తిరుగక ముందే ఆ కార్మికుల గేట్ పాస్ తీసుకొని పని లోంచి తీసివేశారని వారు తెలిపారు. కార్మికుల నుంచి వసూలు చేసింది సబ్ కాంట్రాక్టర్లు గోపగాని మోహన్ గౌడ్, గుండు రాజు అని, వీరి నుంచి డబ్బులు ఇప్పించాలని వారు డిమాండ్ చేశారు. భారత ఎరువుల కర్మాగారం సంస్థ రామగుండంలో ఫ్యాక్టరీ ప్రారంభించి తర్వాత మూసివేశారు. ఈ కర్మాగారం మూసివేతతో అనేక మంది కాంట్రాక్టు కార్మికులు రోడ్డున పడ్డారని పార్టీ తెలిపింది. ఆ తరువాత మళ్లీ తిరిగి ఆర్ఎఫ్‌సిఎల్ పేరుతో ప్రారంభించారు. ఇంత బాధాకరమైన పరిస్థితులకు కారకులైన మోహన్ గౌడ్, గుండు రాజులు వసూలు చేసిన డబ్బులు ఒకేసారి ఇప్పించడంలో విఫమైలందని వారు వివరించారు. ఈ సబ్ కాంట్రాక్టర్లు అధికార పార్టీకి చెందిన నాయకులని, అలాగే సైలెంట్‌గా ఉన్న పైరవీకారులు కూడా అధికార పార్టీకి చెందిన నాయకులు అని వారు తెలిపారు. అధికార పార్టీతోపాటు ఆయనకు సమీప బంధువులు ఈ దళారులలో చాలా మంది ఉన్నారని వారు తెలిపారు. ఈ సంఘటనపై ప్రభుత్వం సిబిఐ లాంటి సంస్థచే విచారణ జరిపించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఇలాంటి చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడిన వారికి చట్ట ప్రకారం శిక్షించాలని సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీగా వారు డిమాండ్ చేశారు.

## ప్రభుత్వ కళాశాల అభివృద్ధికి అన్ని విధాల సహకరిస్తాం

### -- మల్యాల ఎంపిపి మిట్టపల్లి విమల సుదర్శన్

*మల్యాల, ప్రభాత వార్త:*

మాల్యాలలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల అభివృద్ధికి అన్ని విధాల సహకరిస్తామని మల్యాల ఎంపిపి మిట్టపల్లి విమల సుదర్శన్ తెలిపారు. సోమవారం కళాశాలలో ఫ్రెషర్స్ డే సందర్భంగా జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కళాశాలలో నీటి వసతిని అందుబాటులోకి తీసుకురావడానికి గాను మిషన్ భగీరథ ద్వారా పైప్‌లైన్ వేయించడం జరిగిందని, దాంతో పాటుగా నీటి నిల్వ చేసేందుకు నిర్మాణం చేపట్టేందుకు ఈ సందర్భంగా భూమి పూజ చేశారు. అంతే కాకుండా విద్యార్థులకు కూర్చుని చదువుకునే బెంచీలను కూడా విరాళం అందిస్తామని పేర్కొన్నారు. కాగా ఫ్రెషర్స్ డే సందర్భంగా విద్యార్థులు నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు మిట్టపల్లి సుదర్శన్, మల్యాల కళాశాల ప్రిన్సిపాల్ మోతే శివ రామకృష్ణ, జిల్లా ప్రిన్సిపాల్ అసోసియేషన్ అధ్యక్షులు రమేష్ బాబు, జిల్లా లెక్చరర్ల అసోసియేషన్ అధ్యక్షుడు కొంక వేణు, జిల్లా లైబ్రెరీ అసోసియేషన్ అధ్యక్షులు పున్నం లక్ష్మీనారాయణ, ప్రిన్సిపాల్‌లు సంజీవ్, సంజీవయ్య, స్థానిక కళాశాల లెక్చరర్లు అత్తినేని శ్రీనివాస్, వినపల్లి సంధ్య, మహమ్మద్ నవాబ్, గగడం రచన యముల శ్రీనివాస్, బాసవి నరేష్, దమ్మయ్య గారి శ్రీకాంత్, నగునూరి పూర్ణిమ, కేశవేణి శ్రీనివాస్, ఆరె రాము, అత్తరి భాను, మహమ్మద్ నజీర్ పాల్గొన్నారు.



## రాష్ట్రంలో దళిత కుటుంబాలందరికి దళిత బంధు వర్తింపజేయాలి

*మల్యాల, ప్రభాత వార్త:*

తెలంగాణ ఉద్యమంలో దళిత కుటుంబాలు, యువకులు, మేధావులు ఉద్యమంలో పాల్గొని రాష్ట్ర ఏర్పాటుకు పాటుపడ్డారని, రాష్ట్రంలోని దళిత కుటుంబాల అందరికి దళిత బంధు పథకం వర్తింపజేయాలని మల్యాల మండలం బిజెపి అధ్యక్షులు నేరెళ్ళ శ్రవణ్ కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం మల్యాల మండల కేంద్రంలోని ఎస్‌సి కాలనీతో పాటు సర్వపూర్ ఎస్‌సి కాలనీలో మండల బిజెపి ఎస్‌సి మోర్చా ఆధ్వర్యంలో బస్తీ సంపర్క అభియాన్ నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం అందిస్తున్న పథకాలను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఉచిత రేషన్ బియ్యం, కరోనా వ్యాక్సీన్, ఉపాధీ హామీ, సుకన్య సమృద్ధి యోజన పథకాల ద్వారా లబ్ధిదారులను కేంద్రం ఆదుకుంటుందన్నారు. రాష్ట్రంలో ఉద్యమకారులను పక్కనపెట్టి పనిచేయని వారికే పదవులకు ఇచ్చి దళితులకు ఇస్తామన్న మూడు ఎకరాల భూమి హామీని విస్మరించాలని ఆయన విమర్శించారు. ఈ సందర్భంగా కాలనీలోని ప్రతి ఇంటికి వెళ్ళి కేంద్రం అందిస్తున్న పథకాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా కో కన్వీనర్ బాల రెడ్డి, ఎస్‌సి మోర్చా అధ్యక్షులు సందీప్, మల్యాల ఎంపిటిసి రాచర్ల రమేష్, నాయకులు బొబ్బిలి వెంకటస్వామి యాదవ్, జనగం రాములు, సైదులు, గంగాధర్, చక్రం గౌడ్, హర్షవర్ధన్, వెంకటేష్ గౌడ్, గంగాధర నాయకులు సరువు శ్రీనివాస్, కొత్తపల్లి నాయకులు బండారి శ్రావణ్ కుమార్, బాలకృష్ణ పాల్గొన్నారు.



## నాడు దినసరి కూలీ.... నేడు వ్యాపారీ...!!!

### -- దళిత బంధు యూనిట్‌ను ప్రారంభించిన దళిత రత్న అవార్డు గ్రహీత అంబాల ప్రభాకర్ (ప్రభు)

*జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:*

హుజురాబాద్ నియోజకవర్గంలో పైలెట్ ప్రాజెక్టుగా ఏర్పాటు చేసిన దళిత బంధు పథకంలో భాగంగా జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామానికి చెందిన జన్నె వసంత శ్రీనివాస్‌కు దళిత బంధు పథకం కింద 10 లక్షల రూపాయలతో సౌండ్స్ అండ్ డెకరేషన్ షాప్ మంజూరు కాగా సోమవారం దళిత రత్న అవార్డు గ్రహీత, టిఆర్ఎస్ నాయకులు అంబాల ప్రభాకర్ (ప్రభు) ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దళితులను ధనవంతులుగా చేయడానికి సిఎం కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా ఈ పథకాన్ని ప్రవేశపెట్టారని, ఈ పథకం యావత్ భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో దళితులను ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా సమాజంలో చిన్నచూపు చూస్తున్నారని వాళ్ళని ఆర్థికంగా అభివృద్ధి చెందడం కోసం దళిత బంధనే పథకాన్ని రూపకల్పన చేసి ప్రారంభించారని తెలిపారు. నాడు దినసరి కూలీలుగా ఉన్నటువంటి దళితులందరూ నేడు వ్యాపారులుగా ఎదగాలని సిఎం సంకల్పంతో ప్రవేశపెట్టిన దళిత బంధు ను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా సిఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం లబ్ధిదారులకు శాలువలు కప్పి ఆశీర్వదించి స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మడిపల్లి గ్రామ ఉప సర్పంచ్ పోషిని సత్యనారాయణ, వార్డు మెంబర్ గంగారపు ప్రదీప్, టిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం హుజురాబాద్ నియోజకవర్గ నాయకులు అంబాల రాజు, అంబాల రామ్మూర్తి, గంగారపు ప్రశాంత్, అంబాల వినయ్, అంబాల సతీష్ తదితర నాయకులు పాల్గొన్నారు.



## ఆయిల్ ఫామ్ సాగుపై రైతులకు అవగాహన

*మల్యాల, ప్రభాత వార్త:*

రైతులు అయిల్ ఫామ్ సాగుపై దృష్టి సారించాలని దీని వలన అధిక లాభాలు సమకూర్తాయని ఉద్యానవన విస్తీర్ణ అధికారి అనిల్ కుమార్ తెలిపారు. సోమవారం మల్యాల మండలం ముత్యంపేటలో ఆయిల్ ఫామ్ సాగుపై రైతులకు అవగాహన నిర్వహించారు. ఆయిల్ ఫామ్ సాగుపై వల్ల ప్రయోజనాలు వాటి లాభాలపై ఈ సందర్భంగా రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ముత్యంపేట సర్పంచ్ బద్ధం తిరుపతి రెడ్డి, మల్యాల ఏఈవో కారుణ్య కుమార్, రైతులు ప్రకాష్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, ఆనంద రెడ్డి పాల్గొన్నారు.



## రైతులు ప్రభుత్వ మద్ధతు ధరను సద్వినియోగం చేసుకోవాలి -- ఎంపిపి

*జమ్మికుంట, ప్రభాత వార్త:*

రైతులు ప్రభుత్వ మద్ధతు ధరను సద్వినియోగం చేసుకోవాలని ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి, సర్పంచ్ బండ సుజాత కిషన్ రెడ్డి, ఎంపిటిసి మూల రజితలు అన్నారు. సోమవారం వీణవంక మండలం చల్లూరు, మామిడాల పల్లి గ్రామాల్లో ఐకెపి ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయగా వీటిని ఎంపిపి, ఎంపిటిసిలు ముఖ్య అతిధులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సిఎం రైతు సంక్షేమం కోసం ఎనలేని కృషి చేస్తు న్నాడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్ ్పక్టర్, ఐకెపి ఏపిఎం కొము రయ్య, సర్పంచ్ జ్యోతి రమేష్, ఎంపిటిసి సవిత మల్లయ్యతో పాటు రైతులు పాల్గొన్నారు.



## ఐకెపి, ఫాక్స్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం

*మల్యాల, ప్రభాత వార్త:*

మల్యాల మండలం తాటిపల్లి, సర్వపూర్, బలవంతపూర్, కొండగట్టు గ్రామాలలో ఐకెపి, ఫాక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం జడ్‌పిటిసి కొండపలకల రామ్ మోహన్ రావు, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు మిట్టపల్లి సుదర్శన్, సింగిల్ విండో చైర్మన్ ముత్యాల రామలింగ రెడ్డి, సర్పంచులతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల టిఆర్ఎస్ అధ్యక్షులు జనగం శ్రీనివాస్, రైతుబంధు అధ్యక్షులు రాజేశ్వర్ రెడ్డి, ముత్యంపేట సర్పంచ్ బద్ధం తిరుపతి రెడ్డి, తాటిపల్లి సర్పంచ్ బింగి జోత్స్న, బలవంతపూర్ సర్పంచ్ రమేష్, విండో డైరెక్టర్ కాటిపల్లి శ్రీనివాస్ రెడ్డి, ప్రకాష్ రెడ్డి, బిజెపి నాయకులు బింగి వేణు, ఇంద్రసేనా రెడ్డి, ఐకెపి ఏపిఎం రాజయ్య, సింగిల్ విండో సీఈవో మిట్టపల్లి గోవర్ధన్ పాల్గొన్నారు.



## నేడు చంద్రగ్రహణం..... అంజన్న ఆలయం మూసివేత

*మల్యాల, ప్రభాత వార్త:*

మంగళవారం రోజు సంపూర్ణ చంద్రగ్రహణం వలన ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో అన్ని రకాల అర్జిత సేవలను నిలిపివేయనున్నట్లు ఆలయ అధికారి వెంకటేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఉదయం 6 గంటలలోపే ఆలయంలో నిత్య ఆరాధన, మహా నివేదన, స్వామి వార్లకు నిత్య కైంకర్యాలను నిర్వహించిన అనంతరం ఆలయ ద్వారాలను మూసివేయడం జరుగుతుందన్నారు. తిరిగి బుధవారం ఉదయం 5 గంటలకు సంప్రోక్షణ, తిరుమంజనమం, నిత్య ఆరాధన, మహా నివేదన అనంతరం ఉదయం 9 గంటల నుండి భక్తులకు సర్వదర్శనానికి వివిధ రకాల ఆర్థిక సేవలకు అనుమతి కల్పించనున్నట్లు ఆయన తెలిపారు.

## జమ్మికుంట మార్కెట్‌లో క్రమంగా పెరుగుతున్న పత్తి ధరలు

### -- పత్తి గరిష్ట ధర రూ. 8900

*జమ్మికుంట, ప్రభాత వార్త:*

జమ్మికుంట మార్కెట్‌లో పత్తి ధరలు రోజు రోజుకు క్రమంగా పెరుగుతున్నాయి. సోమవారం పత్తి గరిష్ట ధర రూ. 8900 పలికింది. సోమవారం 162 వాహనాలలో 1387 వాహనాలలో క్వింటాళ్ళ విడి పత్తిని మార్కెట్‌కు తీసుకురాగా గరిష్ట ధర రూ. 8900, మోడల్ ధర రూ.



8600, కనిష్ట ధర రూ. 7500 పలికింది. 73 మంది రైతులు 125 క్వింటాళ్ళ పత్తిని సంచుల్లో తీసుకురాగా గరిష్ట ధర రూ. 8400, మోడల్ ధర రూ. 7800, కనిష్ట ధర రూ. 5500 పలికంది. నాణ్యమైన పత్తిని మార్కెట్‌కు తీసుకువచ్చి మంచి ధరపొందాలని మార్కెట్ అధికారులు రైతులకు సూచించారు. మంగళవారం కార్తీక పౌర్ణమి గురు నానక్ జయంతి సందర్భంగా మార్కెట్ యార్డుకు సెలవు ఉంటుందని తెలిపారు. తిరిగి బుధవారం మార్కెట్ పున: ప్రారంభం అవుతుందని అధికారులు తెలిపారు.

## ఎమ్మెల్సీని మర్యాదపూర్వకంగా కలిసిన టిఆర్ఎస్ నాయకులు

*జమ్మికుంట, ప్రభాత వార్త:*

ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డిని జమ్మికుంట, ఇల్లందకుంట మండలాలకు చెందిన టిఆర్ఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. మునుగోడు ఉప ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి విజయం సాధించడంతో ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. టిఆర్ఎస్ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేసిన టిఆర్ఎస్ కార్యకర్తలను ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ సీనియర్ నాయకులు దరుగుల రాకేష్, మర్రి శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్ భాస్కర్, బుర్ర రమేష్, ఇతర టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటిఆర్ చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన టిఆర్ఎస్ నేతలు

*తంగళపల్లి, ప్రభాతవార్త :*

మునుగోడులో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గెలుపు పట్ల హర్షం వ్యక్తం చేస్తూ టిఆర్ఎస్ సీనియర్ నాయకులు మిరాల శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో



తంగళపల్లి మండల కేంద్రంలో సీఎం కేసీఆర్, మంత్రి కేటిఆర్ల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే టిఆర్ఎస్ పార్టీని గెలిపించాయని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ సీనియర్ నాయకులు మిరాల శ్రీనివాస్ యాదవ్, నలుగొండ శ్రీనివాస్, చెన్నమనేని తిరుపతి, తిరుపతి, అబుకర్, అఫ్రోజ్ తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

*తంగళపల్లి, ప్రభాతవార్త :*

తంగళపల్లి మండలంలోని మండేపల్లి ,, రాళ్లపేట, కస్బేకట్కూర్, గండిలచ్చపేట, వేణుగోపాల్‌పూర్, ఓబులాపూర్ గ్రామాలలో వరిధాన్యం



కొనుగోలు కేంద్రాలను ప్యాక్స్ చైర్మన్ బండి దేవదాస్‌తో కలిసి ఎంపీపీ మానస రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు నేరుగా ధాన్యంను కొనుగోలు కేంద్రాలకు తరలించి మద్దతు ధర పొందాలన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ రైతు పక్షపాతి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మానస రాజు, ప్యాక్స్ చైర్మన్ బండి దేవదాస్, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు చిక్కాల రామారావు, ప్యాక్స్ వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకటరమణారెడ్డి, సర్పంచులు వేణుగోపాల్‌రావు, శివజ్యోతి, పర్శరాములు, నందగిరి నర్సయ్య, నీరటి లక్ష్మి, వైస్ఎంపీపీ జంగిటి అంజయ్య, ఎంపీటీసీ బుస్స స్వప్న లింగం, ప్యాక్ ్ర డైరెక్టర్ బండి దేవేందర్ యాదవ్, నక్క రవి , టిఆర్ఎస్ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## రెండు అంగన్వాడీ కేంద్రాలకు భూమిపూజ

**- 28 లక్షలు మంజూరు అయినట్లు నేతల వెల్లడి**

*తంగళపల్లి, ప్రభాతవార్త :*

తంగళపల్లి మండలంలోని అంకుశాపూర్ గ్రామంలో రెండు అంగన్వాడీ సెంటర్లకు ప్రజాప్రతినిధులు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండు అంగన్వాడీ సెంటర్ల నిర్మాణాలకు రూ.28 లక్షలు మంజూరైనట్లు తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలకు నిధులను మంజూరు చేసిన మంత్రి కేటిఆర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పడగల మానస రాజు, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు చిక్కాల రామారావు, స్థానిక సర్పంచ్ ఎల్లవ్వ నాంపల్లి, ఎంపీటీసీ కుంటయ్య, సిరిసిల్ల ప్యాక్స్ చైర్మన్ దేవదాస్, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు వేణుగోపాల్‌రావు, వైస్ ఎంపీపీ అంజయ్య, ప్యాక్స్ వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకటరమణారెడ్డి, టిఆర్ఎస్ నాయకులు గ్రామస్తులు



## ఘనంగా లక్ష్మీ నరసింహస్వామి కళ్యాణ మహోత్సవం

**- హైమాస్ లైట్ల ప్రారంభం**

**- కళ్యాణంలో పాల్గొన్న జడ్పీటిసి పూర్మాని మంజుల**

*తంగళపల్లి, ప్రభాతవార్త :*

తంగళపల్లి మండలంలోని రామచంద్రాపూర్ గ్రామంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది.



ఈ కళ్యాణ మహోత్సవంలో జడ్పీటీసీ మంజుల పాల్గొని ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. కళ్యాణాన్ని పురస్కరించుకుని లక్ష్మీనర



సింహస్వామి ఆలయం వద్ద ఏర్పాటు చేసిన అన్నదానంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం జడ్పీ నిధుల నుండి రూ. లక్షతో ఏర్పాటు చేసిన హైమాస్ లైట్లను జడ్పీటీసీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ మంజుల లింగారెడ్డి, సర్పంచ్ స్రవంతి భాస్కర్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు, టిఆర్ఎస్ నేతలు తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన జడ్పీటీసీ

*తంగళపల్లి, ప్రభాతవార్త :*

తంగళపల్లి మండలంలోని అంకుసాపూర్ ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని జడ్పీటీసీ పూర్మాని మంజుల రామలింగారెడ్డి



పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులను మధ్యాహ్న భోజన వివరాలను అడిగి తెలుసుకున్నారు. బాగా చదివి మంచి పేరు తెచ్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈమె వెంట సర్పంచ్ కొయ్యడ ఎల్లవ్వ నాంపల్లి ఉన్నారు.

## షిర్డీ సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు

*వేములవాడ, ప్రభాతవార్త :*

కార్తీక పూర్ణిమ సందర్భంగా వేములవాడ పట్టణంలోని శ్రీ శిరిడీ సాయిబాబా ఆలయంలో బాబా వ్రతములతో పాటు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సాయి వ్రతములలో దాదాపు 50 జంటలు పాల్గొని శ్రీసాయి నోము నోచుకున్నారు. అనంతరం సుమారు 500 మంది భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గంప రాజేందర్, కూర రమేష్, కోనమ్మగారి నాగరాజు, బండారు కుమార్, తడగొండ కృష్ణస్వామి, ఎంబేరి నర్సయ్య పాల్గొన్నారు.



## వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సర్పంచ్

*తంగళపల్లి, ప్రభాతవార్త :*

తంగళపల్లి మండలంలోని బాలమల్లుపల్లె గ్రామంలో డిసిఎంఎస్



ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సర్పంచ్ కస్తూరి లత తిరుపతిరెడ్డి, ప్యాక్స్ డైరెక్టర్ సత్తు వెంకటరెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు దళారులకు ధాన్యాన్ని విక్రయించవద్దన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కిషన్‌రెడ్డి, లింగారెడ్డి, బాలలక్ష్మి, ఎల్లారెడ్డి, కోఆప్షన్ సభ్యుడు రామ్‌రెడ్డి, సెంటర్ ఇంచార్జి రాజిరెడ్డి, తిరుపతి, పాల కేంద్రం అధ్యక్షుడు రాజిరెడ్డి, రైతులు, హమాలీ రాజేశం, రాజు, రవి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న సేవలో ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు వినోద్ కుమార్

*వేములవాడ, ప్రభాతవార్త :*

వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారిని రాష్ట్ర ప్రణాళికా సంఘం



ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్ సోమవారం దర్శించుకున్నారు. కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆలయ నాగిరెడ్డి మండపంలో ఆలయ అర్చకులు వేదోక్త ఆశీర్వచనం గావించగా, ఆలయ అధికారులు శేషవస్త్రంతో సత్కరించి స్వామివారి ప్రసాదం అందజేశారు. వారివెంట మున్సిపల్ చైర్‌పర్సన్ మాధవి, నాయకులు గడ్డం హన్మాండ్లు, పుల్కం రాజు, గోస్కుల రవి తదితరులు ఉన్నారు.

## రాజన్న ఆలయం భక్తజనసంద్రం

*వేములవాడ, ప్రభాతవార్త :*

వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారి ఆలయం సోమవారం స్వామివారి దర్శనార్థం విచ్చేసిన భక్తులతో భక్తజనసంద్రంగా మారింది. కార్తీకమాసాన్ని పురస్కరించుకొని వివిధ ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. వేకువ జామునే పుణ్య స్నానాలు ఆచరించి స్వామివారి దర్శనార్థం క్యూలైన్లలో బారులు తీరారు. భక్తులు స్వామివారికి అత్యంత ప్రీతిపాత్రమైన కోడెమొక్కుతో పాటు ఇతర ప్రత్యేక పూజలు చెల్లించుకున్నారు. భక్తుల రద్దీ దృష్ట్యా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేపట్టారు.



## గంజాయి మొక్కలు ధ్వంసం

**నేరడిగొండ, ప్రభాతవార్త:**
మండలంలోని లింగట్ల గ్రామంలో గుట్టుచప్పుడు కాకుండా గంజాయి సాగు చేస్తున్నారు. నిషేధిత గంజాయి మొక్కలను అక్రమంగా సాగు చేస్తున్నట్లు ఎక్సైజ్ శాఖ అధికారులు దాడులు నిర్వహించి, గంజాయి



మొక్కలను పట్టుకున్నారు. లింగట్ల గ్రామంలో దొంగచాటుగా పత్తిలో పంటలో అంతర పంటగా 43 గంగాయి మొక్కలు పట్టుకున్నారు. ఈసందర్భంగా సీఐ నైలు మాట్లాడుతూ నేరడిగొండ మండలంలోని లింగట్ల గ్రామ శివారులో పత్తి పంటలో అంతర పంటగా గంజాయి 43 మొక్కలను సాగు చేస్తున్నట్లు సమాచారం వచ్చిందన్నారు. ఈమేరకు దాడులు నిర్వహించి ధ్వంసం చేశామని తెలిపారు. ఎవరైనా ఇంకా గంజాయి మొక్కలు సాగు చేస్తున్నట్లయితే చర్యలు తీసుకోక తప్పదని హెచ్చరించారు. ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే పోలీసులకు సమాచారం అందించాలని గంజాయి మొక్కలను దగ్ధం చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం

**ఆదిలాబాద్, ప్రభాతవార్త:**
తిరుమల తిరుపతి దేవస్థానం విశ్వహిందూ ధర్మ పరిషత్ కార్తీక మాసంలో భాగంగా ప్రత్యేక పూజ కార్యక్రమాలను పురస్కరించుకొని



తలమడుగు శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో సోమవారం చతుర్థి సందర్భంగా గ్రామస్తులు ఆలయంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహించారు. సాయంత్రం కార్తీక దీపోత్సవం కూడా నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆలయ పూజారి కళ్యాణ్ కుమార్ ఆలయ కమిటీ అధ్యక్షులు తిరుపతిరెడ్డి, ఉపాధ్యక్షులు మంతెన శ్రీకాంత్, పద్మకర్‌రెడ్డి అశోక్, ప్రేమేందర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## దళిత జర్నలిస్టుల ఆధ్వర్యంలో అబ్దుల్ రహమాన్‌కి సన్మానం

**కాగజ్‌నగర్‌టౌన్,ప్రభాతవార్త :**
తెలంగాణ స్టేట్ యూనివయన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు (టీయూడబ్ల్యూజే ఐజేయూ) కుమ్రం భీం జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన అబ్దుర్ రహమాన్‌ను సోమవారం కాగజ్‌నగర్ పట్టణానికి వచ్చిన సందర్భంగా స్థానిక ఆర్‌అండ్‌బి



గెస్ట్‌హౌజ్‌లో ఆయనను దళిత జర్నలిస్టు పోరం ఆధ్వర్యంలో పూలమాల శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రహెమాన్ మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తానని, దళిత జర్నలిస్టులకు దళిత బంధు ఇవ్వావాలని డిమాండ్ చేశారు. ఎన్నికల మేనిఫెస్టోలో టీఆర్ఎస్ పార్టీ జర్నలిస్టుకు ఇచ్చిన హామీలు వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. అనంతరం బీఎస్పి పార్టీ నియోకవర్గ ఇంచార్జి అర్షద్ హుస్సేన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో టీఆఈర్ఎస్ పార్టీ జర్నలిస్టులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు తిరుమలచారి, దళిత జర్నలిస్టు ఫోరం రాష్ట్ర ఉపాధ్యాక్షుడు ఈర్ల సతీష్‌కుమార్, జిల్లా అధ్యక్షుడు రతన్, జిల్లా సహాయ కార్యదర్శి దూడల గోపి, పాత్రికేయుడు యూసుఫ్ ఖాన్, సమీర్, తదితరులు పాల్గొన్నారు.

## బిపి, షుగర్ మందులతో కూడిన ఎన్‌సిడి కిట్ల అందజేత

**ముత్తారం, ప్రభాతవార్త.**
ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న బిపి, షుగర్ మాత్రలతో కూడిన ఎన్‌సిడి కిట్లను ముత్తారం మండలంలోని అడవీ శ్రీరాంపూర్ గ్రామంలో గల ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రంలో హోమియోపతి వైద్యురాలు డాక్టర్ శ్రీవాణి, సర్పంచ్ తుంగాని సమ్మయ్య యాదవ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మద్దెల దివాకర్, ఎఎన్ఎం సునీత, ఆశా వర్కర్లున్నారు.



# ఆదిలాబాద్ వార్త

## రైతులకు రబీ పంటలపై అవగాహన

**ఆదిలాబాద్, ప్రభాతవార్త:**



తలమడుగు మండలంలోని రుయ్యాడి గ్రామంలో రైతు వేదికలో రబీ పంటల గురించి మండల రైతు బంధు అధ్యక్షులు గోక జీవన్‌రెడ్డి, వ్యవసాయ విస్తీరణ అధికారి శ్రావణి అవగాహన సదస్సు సోమవారం నిర్వహించారు. ఈసందర్భంగా రైతబంధు అధ్యక్షులు గోక జీవన్‌రెడ్డి మాట్లాడారు. మండలంలో ఉన్న రైతాంగానికి రబీ పంటకు పండించే రైతులకు ట్రైకోడ్రం మందులతో విత్తన శుద్ధి చేసుకోవాలని సూచించారు. రైతులు రబీ సీజన్‌ల శనగలు, మక్కలు, జొన్నలు, సజ్జలు, రాగులు పండించే పంటలకు ఏవైనా సలహాలు, సూచనలు వరకు రైతు వేదికల్లో అందిస్తారని వారు తెలిపారు. ఈకార్యక్రమంలో రైతుబంధు అధ్యక్షులు గోక జీవన్‌రెడ్డి, సర్పంచ్: పోతారెడ్డి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు నిత్యడి గంగాధర్, మల్లేష్‌యాదవ్, గాజుల హనుమాన్లు పుచ్చయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎస్సీ స్టడీ సర్కిల్‌లో విద్యార్థులకు బ్లాంకెట్లు పంపిణీ

**ఆదిలాబాద్, ప్రభాతవార్త:**



పోరాడి సాధించుకున్న స్వరాష్ట్రంలో ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం సమర్థవంతమైన పాలన అందిస్తోందని, గత ప్రభుత్వాలు విస్మరించిన అన్ని రంగాలను అభ్యున్నతి బాటలో నడుపుతున్నామని ఎమ్మెల్యే జోగురామన్న అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎస్సీ స్టడీ సర్కిల్ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. శీతాకాలం నేపథ్యంలో పోటీ పరిరక్షలకు సంసిద్ధమవుతున్న అభ్యర్థులకు ఈ సందర్భంగా ఎమ్మెల్యే బ్లాంకెట్‌లను పంపిణీ చేశారు. ఈ మేరకు ఎమ్మెల్యే జోగురామన్న మాట్లాడుతూ నీళ్లు, నిధులు, నియమకాలే లక్ష్యంగా సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని ప్రభుత్వం అన్ని రంగాల్లో అభివృద్ధి బాటలో నడుపుతోందన్నారు. గతంలో ఉమ్మడి జిల్లాలో ఒక్క బీసీ స్టడీ సర్కిల్ కూడా లేదన్న విషయాన్ని గుర్తు చేసిన ఆయన ప్రస్తుతం పక్క భవనాలను నిర్మించుకని వందలాది మంది విద్యార్థులు విద్యనభ్యసించే విధంగా రూపుదిద్దామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్‌సీడబ్ల్యూఓ సునీత, బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ డాక్టర్ ప్రవీణ్, టీఆర్ఎస్ నాయకులు చంద్రయ్య, సిబ్బంది జితేందర్ శైలజ, అశోక్, కిరణ్ పాల్గొన్నారు.

## ఈస్‌గాం శివమల్లన్న స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

### ... భక్తి శ్రద్ధలతో లక్ష వత్తులతో దీపారాధన
### ... ఆలయంలో జ్వాలాతోరణం ప్రారంభం

**కాగజ్‌నగర్‌రూరల్,ప్రభాతవార్త :**
కాగజ్‌నగర్ మండలంలోని ఈస్‌గాం శివమల్లన్న స్వామి ఆలయంలో కార్తీక మాసం పుస్కరించుకుని సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం స్వామివారికి భక్తులు అభిషేకాలు చేశారు. మధ్యాహ్నం 12 గంటలలకు వేద పండితులు నరహరి శర్మ, సంతోష్ శర్మచే సత్యనారాయణ స్వామి వ్రతము, బిల్వార్చన కార్యమ్రాన్ని నిర్వహించారు. సాయంత్రం లతా శ్రీనివాస్ దంపతులు లక్ష వత్తులతో దీపారాధన చేసుకున్నారు. సాయంత్రం 7 గంటలకు కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా జడ్పి వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు దంపతులు, ఎమ్మెల్యే కోనేరు కోనప్ప సతీమణి కోనేరు రమాదేవి భక్తుల సమక్షంలో శివనామ స్మరణతో జ్వాలా తోరణనాన్ని ప్రారంభించారు. అనంతరం ఊరేగింపు నిర్వహించగా జ్వాలా తోరణంను భక్తులు దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ వేణుగోపాల్ గుప్తా, ఆలయ చైర్మన్ ఇందారపు రాజేశ్వర్‌రావు, ఆలయ కమిటి సభ్యురాలు మామిడాల మమత, రాష్ట్ర మహిళా గౌడ సంఘం అధ్యక్షురాలు నీరజాగౌడ్, డాక్టర్ రమేష్‌బాబు, ప్రముఖ వ్యాపారవేత్త ప్రశాంత్, సతీష్, న్యాయవాది కిషోర్‌కుమార్, భక్తులు పాల్గొన్నారు.





# విద్యార్థులు ఇంటర్‌లో ఉత్తమ ఫలితాలు సాధించాలి

.... ఆసిఫాబాద్ ఎమ్మెల్యే ఆత్రం సక్కు

కెరమెరి,ప్రభాతవార్త :

విద్యార్థులు ఇంటర్మీడియెట్‌లో బాగా చదవి పరీక్షలో ఉత్తమ ఫలితాల ు సాధించాలని ఆసిఫాబాద్ ఎమ్మెల్యే ఆస్రం సక్కు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువు కోసం దూర ప్రాంతం నుండి కళాశాలలకు వచ్చే విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారనే ఉద్దేశ్యంతో మధ్యాహ్న భోజనం అమలు చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం అన్ని వసతులతో అందిస్తున్న గుణాత్మకమైన విద్యను సద్వినియోగం చేస్తూ ఉన్నత చదువును ఆశ్రయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కళాశాల అధికారి శ్రీధర్ సుమన్, ఎంపీపీ పెందోర్ మోతిరాం, వైస్ ఎంపిపి సయ్యద్ అబుల్‌కలాం, ఎస్ఐ వెంకటేష్, ఎంపీడీఓ సత్యనారాయణ గౌడ్,



కళాశాల ప్రిన్సిపల్ పరుశురాములు, మండల ప్రత్యేక అధికారి ఆడే ప్రకాష్, సర్పంచ్‌లు కుమ్రం నాణేశ్వర్, జగన్నాథ్‌రావు, సోము, నాయకులు రాథోడ్ ఉత్తంనాయక్, అమృత్‌రావు కుమ్రం భీంరావ్, తదితరులు పాల్గొన్నారు.

# టీయూడబ్ల్యూజే(ఐజేయూ) జిల్లా అధ్యక్షుడికి సన్మానం

కాగజ్‌నగర్,ప్రభాతవార్త :

తెలంగాణ స్టేట్ యూనివయన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు (టీయూడబ్ల్యూజే ఐజేయూ) కుమ్రం భీం జిల్లా అధ్యక్షుడు అబ్దుర్ రహమాన్‌ను సోమవారం పట్టణంలో జమియత్ ఉలమా హింద్ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. జమియత్ ఉలమా హింద్ జిల్లా అధ్యక్షుడు ముబిన్, జిల్లా ఇంచార్జి అబ్దుల్ రహిం‌లు మాట్లాడుతూ జర్నలిస్టు సంఘం జిల్లా అధ్యక్షుడు రహమాన్ గ్రామీణ విలేకరి నుండి జర్నలిస్టు సంఘానికి జిల్లా అధ్యక్షుడిగా రెండవ సారి ఎన్నిక కావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు భవిష్యత్‌లో మరెన్నో ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షించి హర్షం వ్యక్తం



చేశారు. ఈ కార్యక్రమంలో జమియత్ ఉలమా హింద్ కాగజ్‌నగర్ పట్టణ ప్రధాన కార్యదర్శి మౌలానా అలీమ్ హుస్సేని, సంఘ సభ్యులు అహ్మద్ అమీన్, జైద్, అతిక్ ఉర్ రహమాన్, అమీన్, తౌసీఫ్, ముఫ్తి అమానుల్లా, జమీరుద్దిన్, పాత్రికేయులు షఫి ఉల్లాబేగ్, అహ్మద్, నౌషాద్, అర్షద్, నవాజిష్ అలీ, యూసుఫ్ ఖాన్, సర్ఫ్రాజ్, సమీర్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి సమస్యల పరిష్కారానికి ప్రత్యేకచర్యలు

ఆసిఫాబాద్,ప్రభాతవార్త :



ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి అందిన దరఖాస్తుల పరిష్కారానికి సంబంధిత శాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రత్యేక చొరవ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ సూచించారు. సోమవారం కలెక్టరేట్ లోని తన చాంబర్‌లో కలెక్టర్ అర్జిదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ప్రజావాణిలో ముఖ్యంగా పింఛన్‌లు మంజూరు చేయాలని, సదరం సర్టిఫికెట్లను ఇప్పించాలని, భూ సమస్యను పరిష్కరించాలని, ఉద్యోగం ఇప్పించాలని పలువురు అర్జీలు పెట్టుకున్నట్లు తెలిపారు. అరిజ దారులను కార్యాలయాల చుట్టు తిప్పించుకోకుండా వారి సమస్యలను క్షత్ర స్థాయిలో పరిలించి వారి సమస్యను పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పలుశాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను పరిష్కరిస్తాం

ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త :



గ్రామాల్లో పర్యటించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు కృషిచేస్తానని ఆసిఫాబాద్ ఎంపిపి మల్లికార్జున్ పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలోని మార్కేండేయ కాలనీలో చేపడుతున్న రోడ్డు, డ్రైనేజి పనులను పరిశీలించారు. అదే విధంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను కలెక్టర్, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషిచేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పాఠశాలలకు ఆట వస్తువుల పంపిణి

కాగజ్‌నగర్‌రూరల్,ప్రభాతవార్త :



కాగజ్‌నగర్ మండలంలోని జడ్పీఎస్ఎస్ రాస్పల్లి, ఎంపీపీఎస్ సార్సాల, ఎంపీపీఎస్ కొత్త సార్సాల, ఎంపీపీఎస్ బారెగూడ, రాస్పల్లి పాఠశాలలకు తంగెడిపల్లి దత్తు శాంత జ్ఞాపకార్థం వారి కుమారులు తంగడిపల్లి విజయ్‌కుమార్,తంగెడిపల్లి బాలాజీ, తంగెడిపల్లి రాకేష్,తంగెడిపల్లి శ్రీనివాస్‌ల ఆధ్వర్యంలో సోమవారం ఆయా పాఠశాలలకు 11 రకాల ఆట వస్తువుల కిట్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు యరవోతుల శంకరయ్య, పీఆర్‌టియూ జిల్లా అధ్యక్షులు ఏటుకూరి శ్రీనివాస్‌రావు, ప్రధానోపాధ్యాయులు హన్మంతు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానసికోల్లాసం కోసం ఆటలు ఎంతో ముఖ్యమైనవి అన్నారు. ఆట వస్తువులు విద్యార్థుకలు ఎంతగానో ఉపయోగపడతాయని, ప్రాథమిక పాఠశాలలకు ఆట వస్తువులు పంపిణి చేయడం హర్షిందగ్గ విషయమని వారు రాకేష్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఇందాపరు ప్రకాష్, దెబ్బటి సత్య నారాయణ, మణిపాల్, వియజరావు, ఉమేష్, తదితరులు పాల్గొన్నారు.

# శివ్‌నూర్‌లో ప్రత్యేక పూజలు

జైనూర్,ప్రభాతవార్త :



మండలంలోని శివ్‌నూర్ గ్రామంలో భక్తులు సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్తీక మాసాన్ని పురస్కరించుకుని వారం రోజుల నుండి గ్రామంలో భక్తులు ప్రత్యేక పూజలు, రాత్రి వేళలో భజన కీర్తన కార్య క్రమాలు నిర్వహించగా ఈ పూజలు సోమవారంతో ముగిశాయి. సోమవారం ఉదయం గ్రామంలోని హనుమాన్ ఆలయానికి చేరుకుని భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. దహి హండి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామసుథలు నూర్‌సింగ్‌నాయక్, ఉత్తం, ప్రకాష్, రమేష్, సుభాష్, తదితరులు ఉన్నారు.

కుమ్రంభీం ఆసిఫాబాద్



వార్త

# తాత్కాలిక బ్రిడ్జి నిర్మాణ పనులను పరిశీలించిన జడ్పీ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు

కాగజ్‌నగర్‌రూరల్,ప్రభాతవార్త :



కాగజ్‌నగర్ మండలంలోని అందవెల్లి పెద్దవాగుపై తాత్కాలిక బ్రిడ్జి నిర్మాణ పనులను పూర్తిచేసి త్వరలోనే రాకపోకలు ప్రారంభిస్తామని కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా జడ్పి వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు అన్నారు. సోమవారం అందవెల్లి పెద్దవాపై తాత్కాలిక బ్రిడ్జి నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా జడ్పి వైస్ చైర్మన్ మాట్లాడుతూ దహెగాం, బీమిని మండలాల ప్రజలు రాపోకలు ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా తాత్కాలిక బ్రిడ్జిను నిర్మించడం జరుగుతుందని, బ్రిడ్జి నిర్మాణ పనులు శర వేగంగా జరుగుతున్నాయని త్వరలోనే తాత్కాలికంగా రాకపోకలు ప్రారంభిస్తామని అన్నారు. ఆయన వెంట స్థానిక నాయకులు ఉన్నారు.

# చింతగూడ కోయవాగు మున్నూరు కాపు సంఘం గ్రామ కమిటి ఎన్నిక

కాగజ్‌నగర్‌రూరల్,ప్రభాతవార్త :



కాగజ్‌నగర్ మండలం చింతగూడ కోయవాగు మున్నూరు కాపు సంఘం గ్రామ కమిటిని ఎన్నుకున్నారు. సోమవారం సిర్పూర్ నియోజకవర్గ మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు కలికోట రమణయ్య ఆధ్వర్యంలో ఈ కమిటిని ఎన్నుకున్నారు. గ్రామ అధ్యక్షుడిగా గోవిందుల రాజన్న, కార్యదర్శిగా కాశెట్టి సత్యనారాయణలను నిమిస్తూ పూర్తి స్థాయి గ్రామ కమిటిని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సిర్పూర్ తాలూకా మున్నూరు కాపు సంఘం ఉపాధ్యాక్షులు గోలెం వెంకటేశం, కార్యదర్శి లింగం రామయ్య, పిరిసింగుల తిరుపతి, పిరిసింగుల శ్రీనివాస్, కోశాధికారి దెబ్బతి జలపతి, కార్యాలయ కార్యదర్శి ఎస సత్యనారాయణ, ఓడ్నాల సురేందర్, పిరిసింగుల కోటేష్, కులస్థులు పాల్గొన్నారు.

# పద్మశాలీ సంఘం సెంట్రల్ వర్కింగ్ కమిటి సభ్యుడిగా నల్లకనకయ్య

కాగజ్‌నగర్,ప్రభాతవార్త :



కాగజ్‌నగర్ పట్టణానికి చెందిన పద్మశాలీ సంఘం నాయకులు నల్ల కనకయ్యను అఖిల భారతీయ పద్మశాలీ సంఘం సెంట్రల్ వర్కింగ్ కమిటి సభ్యుడిగా నియమిస్తూ ఏబీపీఎస్ అధ్యక్షులు కందగట్ల స్వామి సోమవారం నియామక పత్రం అందజేసినట్లు ఆయన తెలిపారు. అఖిల భారతీయ పద్మశాలీ సంఘం అధ్యక్షులు తదుపరి ఆదేశాల వరకు సెంట్రల్ వర్కింగ్ కమిటి సభ్యుడిగా కొనసాగుతారని నియామక పత్రంలో పేర్కొన్నట్లు ఆయన తెలిపారు. తనపై విశ్వాసంతో బాధ్యతలను అప్పగించిన అఖిల భారతీయ పద్మశాలీ సంఘం అధ్యక్షులు కందగట్ల స్వామి, ప్రధాన కార్యదర్శి గడ్డం జగన్నాథమ్‌కు నల్ల కనకయ్య ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

మంచిర్యాల వార్త

# మండలాలను అన్ని రంగాలలో అభివృద్ధి చేయాలి

**– జిల్లా అధనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్**

మంచిర్యాల, ప్రభాతవార్త :

మండలాలను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తూ ప్రజా సంక్షేమం దిశగా కృషి చేయాలని జిల్లా అధనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సముదాయంలోని జిల్లా అధనపు కలెక్టర్ చాంబర్‌లో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలాల ప్రత్యేక అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులతో గూగుల్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధనపు కలెక్టర్ మాట్లాడుతూ... మండలాల అధికారులు కార్యాలయంలో ఉ॥ 10:30 నుండి మ॥ 1:00 వరకు ఉండాలని, ఫిర్యాదులను స్వీకరించి అధికారికి పంపించాలని, ప్రతి వారం ఫిర్యాదులపై తీసుకున్న చర్యలపై సమీక్ష నిర్వహించాలని తెలిపారు. ప్రజావాణిలో పాల్గొనే మండల స్థాయి అధికారుల వివరాలు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పరిపాలన అధికారికి అందించాలని, మండల ప్రత్యేక అధికారులు మండలాల్లో గల ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించాలని, మండలాల్లో జరిగే ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలైన క్రీడా ప్రాంగణాలు, మన ఊరు – మన బడి, తెలంగాణకు హరితహారం, జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం, పారిశుద్ధ్యం తదితర కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించి మండలాలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందేలా కృషి చేయాలని తెలిపారు.



# ఘనంగా గూడెం సత్యనారాయణ స్వామి గుడిలో కార్తీక పౌర్ణమి పూజలు

దండెపల్లి, ప్రభాతవార్త :

మంచిర్యాల జిల్లా దండెపల్లి మండలం గూడెం సత్యనారాయణ స్వామి ఆలయంలో కార్తీక పౌర్ణమి జాతర సందర్భంగా పోటెత్తిన భక్తులు, పౌర్ణమి మంగళవారం అయినప్పటికి చంద్రగ్రహణం ఉండటంతో ఆలయం మూసి ఉంటుంది. కాబట్టి గత రెండు మూడు రోజుల నుండి ఆలయానికి భక్తుల తాకిడి అధికంగా ఉన్నది. నేడు ఉదయం మూడు గంటల నుండి ప్రారంభమైన పూజలు, రాష్ట్ర నలుమూలల నుండి తరలివచ్చిన భక్తులు పవిత్ర గోదావరిలో స్నానమాచరించి గూడెం సత్యదేవుని ఆవరణలో కార్తీక దీపాలు వెలిగించి సత్యనారాయణ స్వామి నోములు నోచుకుని స్వామి వారికి మొక్కులు చెల్లించుకున్న భక్తులు, ఈ సందర్భంగా భక్తులు మాట్లాడుతూ... కార్తీక మాసం సందర్భంగా సత్యదేవుని దర్శనం ఎంతో పుణ్యఫలంగా భావిస్తామని కార్తీక మాసంలో సత్యదేవుని నోములు నోచుకోవడం ఆనవాయితీగా ప్రతీ సంవత్సరం సత్యనారాయణ స్వామి సన్నిధిలో వ్రతాలు



ఆచరించి స్వామి వారి కృపకు పాత్రులం అవుతామని అన్నారు. జాతరకు వచ్చే భక్తులకు దేవస్థానం ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేసిన ఆలయ అధికారులు, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ శాఖ వారు దాదాపు వంద మంది సిబ్బందితో బందోబస్తు నిర్వహిస్తున్నారు.

# హమాలీ కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

**– యూనియన్ అధ్యక్షులు ఎర్రవెల్లి ముత్యం రావు**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.




హమాలీ కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని సిఐటియు అనుబంధ హమాలీ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎరవెల్లి ముత్యం రావు డిమాండ్ చేశారు. సిఐటియు ఆధ్వర్యంలో స్థాయి సాయి గార్డెన్ నుంచి కలెక్టరేట్ వరకు భారీ ప్రదర్శన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలోని వ్యవసాయ మార్కెట్, ఐకెపి సొసైటీ పని చేస్తున్న హమాలీ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో అధికార యంత్రాంగం పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని, ఇప్పటికైనా హమాలీ కార్మికులు ఎదుర్కొనే సమస్యల పరిష్కారానికి తగు చర్యలు తీసుకొని న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బత్తిని సంతోష్, ఎండి. ఖాజా, అంజయ్య, సత్తయ్య, శ్రీనివాస్, నంబయ్య, తిరుపతి, శంకర్, కుమార్, నర్సయ్య, సంపత్, శంకరయ్య, లింగయ్య, నరేష్, మల్లేష్, రవి తదితరులున్నారు.

# ఇందుర్తిలో ఐకెపి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సర్పంచ్



ఓదెల, ప్రభాత వార్త:

ఓదెల మండలం ఇందుర్తి గ్రామంలో ఐకెపి ద్వారా కొనుగోలు చేసే వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం సర్పంచ్ అంబాల సంధ్యారాణి – శ్రీనివాస్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.... తెలంగాణ సిఎం కేసీఆర్, ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి రైతులు కష్టపడి పండించిన పంటను అమ్ముకోవడానికి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. రైతులు పండించిన వరి ధాన్యాన్ని నేరుగా ఐకెపి కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి ప్రభుత్వం ఇచ్చే మద్ధతు ధర పొందాలని అన్నారు. దళారులకు అమ్మి మోసపోవద్దని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం లతా మంగేశ్వరి, ఏఈవో మౌనిక, సిసి మల్లయ్య, స్పెషల్ ఆఫీసర్‌లు లీల, గ్రామ పంచాయితీ కార్యదర్శి సాయి, సిఏ రమ, వైస్ ప్రెసిడెంట్ రాసాల అశోక్, తిప్పారపు ప్రశాంత్, కళ్యాణ్, హమాలీ కార్మికులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో కార్తీక మాస పూజలు

శంకరపట్నం, ప్రభాత వార్త:

మండల కేంద్రంలో కార్తీక మాసం పురస్కరించుకుని సోమవారం మహిళలు శివారాధన చేస్తూ వైకుంఠ చతుర్ధశిని పురస్కరించుకుని పరమశివుడిని స్వామివారిని పూజించి విశేష అభిషేకం, అన్నపూజా, అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్తీక మాసం (పౌర్ణమి) సందర్భంగా మహిళలు ఉపవాసం ఉండి శివారాధనతో కేశవపట్నం శివాలయంలో పూజలు దానధర్మాలు చేసి ఉసిరి చెట్టు కింద మహిళలందరూ ఉసిరి కాయ, పిండి దీపారాధనలో (365) వత్తులు కాల్చి భక్తి శ్రద్ధలతో మహిళలు పూజలు నిర్వహించారన్నారు. ఈ కార్యక్రమంలో పల్లె స్వరూప,



మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

# పాఠశాలకు ప్లేట్ల వితరణ

**- ప్రొద్దుటూరి శ్రీశైలం**



మంచిర్యాల, ప్రభాతవార్త :

నెన్నెల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు మంచిర్యాల చెందిన ఓం అష్టోత్తర యోగా సభ్యుడు శ్రీవైష్ణవి జువెల్లర్ చైర్మన్ పొద్దుటూరి శ్రీశైలం 7000 రూపాయల విలువ గల భోజన ప్లేట్లను పాఠశాలకు అందించారు. శ్రీశైలంను తన యోగా మిత్రుడు పాఠశాల పి.డి సిరంగి గోపాల్ పిల్లలకు భోజనం చేయడానికి ఇబ్బంది అవుతుందని అడగ్గానే పెద్ద మన సుతో అంగీకరించి ఇవ్వడం జరిగిందని పాఠశాల ప్రధానో పాద్యాయులు కాసర్ల నారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పాఠశాల విద్యా కమిటీ చైర్మన్, ప్రధానోపాద్యాయులు, ఉపాద్యాయులు, ప్రొద్దుటూరి శ్రీశైలంను అభినందించారు.

# లక్షెట్టిపేట శివాలయంలో ఘనంగా కార్తీకపౌర్ణమి వేడుకలు



లక్షెట్టిపేట పట్టణంలో కార్తీక పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోమవారం ఉదయం నాలుగు గంటల నుండి మహిళలు ఇంటి ముందు తులసి గద్దెల వద్ద దీపాలు వెలిగించి భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. అనంతరం సమీపంలోని ఆలయాలలో దీపాలు వెలిగించి ఆలయంలో హారతులు అర్పించారు. లక్షెట్టిపేట గోదావరి నదిలో భక్తులు పవిత్ర స్నానం చేసి ఆలయంలో భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. గోదావరి మాతకు పసుపుతో గౌరమ్మను తయారుచేసి గోదారిలో వదిలారు. అరటి దొప్పలతో దీపాలను పెట్టి నీటిలోకి వదిలారు. అనంతరం ఆలయ ప్రాంగణంలోకి చేరుకుని చెట్ల కింద పోసి దీపాలను వెలిగించి దీపాలను కాల్చారు. తమకు ఇష్టమైన కార్తీక పౌర్ణమి రోజున మహిళలు ఎంతో ఇష్టంగా తమకిష్టమైన దేవుళ్ళను భక్తిశ్రద్దలతో పూజించారు.

# ఆలయాల్లో కార్తీక శోభ

-- హర హర మహాదేవ శంభో శంకర

-- శివాలయంలో పోటెత్తిన భక్తులు

జమ్మికుంట, ప్రభాత వార్త:

జమ్మికుంట ఆలయాల్లో కార్తీక శోభ సంతరించుకుంది. కార్తీక మాసం రెండవ సోమవారం సందర్భంగా జమ్మికుంట పట్టణంలోని శివాలయానికి భక్తులు పోటెత్తారు. కార్తీక మాసం ఆ పరమశివుడికి ఇష్టమైన మాసంగా భక్తులు భావించి భారీ సంఖ్యలో ఆ రాజ రాజేశ్వరుని దర్శించుకోవడం కోసం భక్తులు భారీగా తరలించడం కనిపించింది. ఆలయ ప్రాంగణం శివ నామస్మరణతో మారుమోగుతూ ఆలయ ప్రాంగణంలో జమ్మికుంట పట్టణంలోని పలువురు పత్తి వ్యాపారులు భోజనం అలాగే ఉపవాసం ఉన్న భక్తుల కొరకు టిఫిన్ ఏర్పాటు చేశారు. కార్తీక మాసంలో ఉసిరి చెట్టు కింద భోజనం చేస్తే మంచిది అని ఆలయ అర్చకులు మండల్లేముల వేణుగోపాల శర్మ తెలిపారు. అంతేకాకుండా కార్తీక మాసంలో భక్తిశ్రద్ధతలతో ఆ పరమేశ్వరుని పూజిస్తే అంతా మంచే జరుగుతుందని ఆ స్వామివారి కరుణాకటాక్షలకు భక్తులు పాత్రులై ఆ స్వామివారి ఆశీస్సులు పొందాలని ఆయన అన్నారు. భోజనాల వసతులు ఏర్పాటు చేసిన కాటన్ మిల్లుల యాజమాన్యాలకు భక్తులు కృతజ్ఞతలు తెలిపారు. దాదాపు 1000 మంది భక్తులు ఆలయ ప్రాంగణంలో భోజనాలు చేసినట్లు అన్నపూర్ణ సేవా సమితి నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు.

## జగిత్యాల తహశీల్ చౌరస్తాలో నరేంద్రమోడీ దిష్టిబొమ్మ దహనం

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్ ఆదేశానుసారం కేంద్రలోని బిజెపి తెలంగాణకి చెందిన నలుగురు తెరాస ఎమ్మెల్యేలను అప్రజాస్వామ్యంగా డబ్బు బేరసాలతో కొనాలనే విధానాన్ని తీవ్రంగా ఖండిస్తూ సోమవారం జగిత్యాల పట్టణ తహశీల్ చౌరస్తాలో మోడీ దిష్టిబొమ్మ దహనం చేసి నిరసన తెలిపిన జిల్లా గ్రంథాలయ చైర్మన్ డా.గొల్లపల్లి చంద్రశేఖర్ గౌడ్.ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ కమిటీ చైర్మన్ నక్క రాధ,మున్సిపల్ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,మండల పార్టీ అధ్యక్షులు బాల ముకుందం,పట్టణ యూత్ అధ్యక్షులు గిరి,పట్టణ పార్టీ ఉప అధ్యక్షులు ఓల్లేం మల్లేషం,స్థానిక కౌన్సిలర్లు,ప్రజాప్రతినిధులు,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## భారత్ జోడో యాత్రలో పాల్గొన్న ముత్తారం కాంగ్రెస్ నేతలు

ముత్తారం, ప్రభాతవార్త.



కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర తెలంగాణలో ముగుస్తున్న సందర్భంగా ముత్తారం కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. మాజీ మంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబుతో కలిసి కామారెడ్డి జిల్లా జుక్కల్ నుంచి సోమవారం ప్రారంభమైన ఈ యాత్రలో ముత్తారం మండల కాంగ్రెస్ అధ్యక్షులు దొడ్డ బాలాజీ ఆధ్వర్యంలో నాయులు పాల్గొన్నారు. ఈ పాదయాత్రలో పాల్గొన్న వారిలో ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మద్దెల రాజయ్య, ముత్తారం సర్పంచ్ తూటి రజిత రఫీ, మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బియ్యాని శివ కుమార్, మండలమైనారిటీ సెల్ అధ్యక్షులు వాజీద్ పాషా, వివిధ గ్రామాల వార్డు సభ్యులు, గ్రామ అధ్యక్షులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు దాదాపు 200 మంది పాల్గొన్నారు.

### అంగరంగ వైభవంగా
## కార్తీక దీపోత్సవ వేడుకలు

ప్రభాతవార్త, ఇల్లందకుంట :



అపర భద్రాద్రిగా పేరుగాంచిన ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో సోమవారం ఆలయ ఈఓ కందుల సుధాకర్ ఆధ్వర్యంలో కార్తీక దీపోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వార్లకు ప్రత్యేక అభిషేకములు, అర్చనలు చేశారు. కార్తీక దీపోత్సవ వేడుకలను చూసి తరించేందుకు అధిక సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు. భక్తులు వెలిగించిన దీపాల వెలుగులతో ఆలయం ప్రాంగణం చూడటానికి రెండు కళ్ళు సరిపోవన్నట్లుగా తయారైంది. దీపాల వెలుగులో స్వామివారిని దర్శించుకొని భక్తులు తరించి పోయారు. ఆలయ ప్రాంగణం శివనామ స్మరణతో మారుమోగింది. తెల్లవారితే మంగళవారం చంద్రగ్రహణము సంభవించుచున్నందున నిత్య ఆరాధనతో పాటు మహానివేదన నిర్వహించి ఉదయం 7 గంటలకు స్వామివారి ప్రధాన దేవాలయంతో పాటుగా గ్రామ దేవాలయంను కూడా ద్వారా బంధనము అలాగే గ్రాహనానంతరం మహా సంప్రోక్షణ చేస్తామని, మరల తిరిగి బుధవారం ఉదయం 6 గంటల నుండి స్వామి వార్లకు యదావిధిగా అభిషేకం జరిపిన పిదప అన్ని ఆర్జిత సేవలు ప్రారంభమవుతాయని ఆలయ ఈవో తెలిపారు.

## విద్యార్థులకు టిడి వ్యాక్సినేషన్

ముత్తారం, ప్రభాతవార్త.

మండలంలోని మైదంబండ గ్రామంలో గల అన్ని పాఠశాలల్లోని విద్యార్థులకు సోమవారం టిడి వ్యాక్సినేషన్ చేపట్టారు. మండల



వైద్యాధికారిని డాక్టర్ షణ్ముక రెడ్డి ఆధ్వర్యంలో ఈ వ్యాక్సినేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో ఈ నెల 7 నుంచి 19 వరకు 5వ తరగతి నుంచి 10వ తరగతి విద్యార్థులకు వ్యాక్సినేషన్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో పిహెచ్ఎన్ లలిత, సిబ్బంది శ్రీనివాస్, వీరేశం, సూపర్ వైజర్ లక్ష్మి, ఎఎన్ఎంలు సునీత, శోభా, రాణి, పుష్ప, స్రవంతి, రజిత, శశి, జ్యోతి, సంధ్య, స్వప్న తదితరులున్నారు.

## రాహుల్ జోడో యాత్రకు బయలు దేరిన మండల కాంగ్రెస్ నాయకులు

ప్రభాతవార్త, ఇల్లందకుంట :



రాహుల్ గాంధీ భారత్ జోడో పాదయాత్రకు మద్దతుగా ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షులు హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ బల్మూర్ వెంకట్ ఆదేశాల మేరకు ఇల్లందకుంట మండలం నుండి మండల కాంగ్రెస్ నాయకులు సోమవారం బయలుదేరి వెళ్ళారు. దేశంలో విభజన రాజకీయాలకు వ్యతిరేకంగా దేశాన్ని ఏకం చేయడానికి అలాగే రాజ్యాంగం ప్రజాస్వామ్య హక్కులు, లౌకిక వాదాన్ని పరిరక్షించడం కొరకు రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో పాదయాత్రలో తమ అడుగులను కలిపేందుకు వెళ్ళడం తమ బాధ్యత అంటూ తరలి వెళ్ళారు. ఈ కార్యక్రమంలో ఇంగిలి రామారావు, కనుమల్ల సంపత్, గొడిశాల పరమేష్, మనసాని రవి, రాంరెడ్డి, దేవేందర్, కిషన్‌రెడ్డి, రవి, సాయి, శ్రీనివాస్‌రెడ్డి, రాములు, ఐలయ్య, గుండారపు సాయి, కనుకయ్య, మోహన్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, పెద్ది శివ, రాజేందర్, రాజ్‌కుమార్, వినయ్, మధు, శ్రీకాంత్, రమేష్, అనిల్, వంశీ, ఎన్ఎస్‌యూఐ యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల పట్టణ 1వ వార్డుకు చెందిన సిహెచ్.నరేష్‌కి సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన రూ.36 వేల రూపాయల చెక్కు,45వ వార్డుకి చెందిన లావణ్యకు రూ.58 వేలు,ఎస్.రాహుల్‌కి రూ.52 వేల చెక్కు,6వ వార్డుకి చెందిన కమలకి మంజూరైన రూ.40 వేల రూపాయల చెక్కులను లబ్దిదారులకు వారి ఇంటివద్ద అందజేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.వెంట పట్టణ నాయకులు,కౌన్సిలర్‌లు, కార్యకర్తలు,తదితరులు ఉన్నారు.

## సుబాబుల్ లారీ యాజమానుల డ్రైవర్ల ఆందోళన

### - ప్రభుత్వం జోక్యం చేసుకోకపోతే రెండు రాష్ట్రాల్లో ధాన్యం రవాణాను నిలిపివేస్తాం
### - టోల్ గేట్ వద్ద నిరసన

పాలకుర్తి, ప్రభాతవార్త.

సుబాబుల్ లారీ యాజమానులు, డ్రైవర్లు సోమవారం సాయంత్రం బసంతనగర్ పోలీస్ స్టేషన్‌లో ఆందోళనకు దిగారు. ఉద్దేశ పూర్వకంగా తమ లారీలను అడ్డుకుంటారని, దీని వల్ల తాము పెద్ద ఎత్తున నష్టపోతున్నామని వారు తమ నిరసన వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్‌లోని క్రిష్ణ జిల్లా నందిగామ, విజయవాడతోపాటు తెలంగాణలోని ఖమ్మం, కరీంనగర్, పెద్దపల్లి, కన్నాల, బసంతనగర్, గోదావరిఖని, మంచిర్యాల, బెల్లంపల్లిలకు చెందిన పలువురు లారీ అసోసియేషన్ యాజమానులు, పోలీస్ స్టేషన్‌కు చేరుకొని ఆందోళనకు దిగారు. ముందుగా వారు కన్నాల టోల్ ప్లాజా వద్దకు వెళ్లి తమ లారీలను ఉద్దేశ్య పూర్వకంగా అడ్డుకుంటున్నారని వారితో వాగ్వాదానికి దిగారు. నందిగామ, ఒంగోలు, విజయవాడ ప్రాంతాల నుంచి తాము సుబాబుల్ కర్ర లోడ్‌తో వస్తుంటే ఎక్కడా కూడా అడ్డుకోని పోలీసులు కన్నాల టోల్ ప్లాజా వద్దనేఅడ్డుకోవడంలో అంతర్యం ఏమిటనీ వారు ప్రశ్నించారు. కేవలం వారు



మూముల్ల కోసమే నిబంధనలను ఉల్లంఘిస్తున్నామని సాకు చూపుతూ తమ లారీలను అడ్డుకుంటున్నారని, తాము ఎలాంటి నిబంధనలను అతిక్రమించడం లేదని అన్నారు. టోల్ ప్లాజా వారు లారీను అడ్డుకుంటూ పోలీసుల సమాచారం ఇవ్వడంలో అంతర్యమేమటని వారు ప్రశ్నించారు. ఒక దశలో టోల్ గేట్ వద్ద పరిస్థితి ఉధృక్తంగా మారింది. అరుపులు, కేకలతో ఎవరు ఏం మాట్లాడుతున్నారో అర్థం కాని పరిస్థితి టోల్ ప్లాజా వద్ద కనిపించింది. అనంతరం వారు బసంతనగర్ పోలీస్ స్టేషన్‌కు చేరుకొని రోజుల తరబడి తమ లారీలను నిలిపివేయడం పట్ల ఆందోళనకు దిగారు. ఎక్కడా కూడా అడ్డుకోని పోలీసులు కేవలం బసంతనగర్ వద్దకు రాగానే అడ్డుకోవడం ఏమిటంటూ వారు నిరసనకు దిగారు. అన్ని ప్రాంతాల నుంచి వచ్చిన లారీ యాజమానులు పోలీసుల వైఖరి పట్ల నిరసన వ్యక్తం చేశారు. బసంతనగర్ ఎస్ఐతో రెండు రాష్ట్రాలకు చెందిన లారీ యాజమానులు చర్చలు జరిపినప్పటికీ అవి కొలిక్కి రాలేదు. అనంతరం వారు మీడియాతో మాట్లాడారు. తాము వేల రూపాయలను అటు కేంద్ర ప్రభుత్వానికి, ఇటు రాష్ట్ర ప్రభుత్వానికి పన్నుల రూపంలో చెల్లిస్తున్నామని పేర్కొన్నారు. నిబంధనలను అతిక్రమిస్తే కేసులు పెట్టుకోవాలి తప్ప రోజుల తరబడి తమ వాహనాలను ఇక్కడ ఆపడం పట్ల తమకు తీవ్ర నష్టం వస్తుందని అన్నారు. మొన్న మునుగోడులో ప్రభుత్వం ఇదే విధంగా వ్యవహరించడంతో తాము నిరసన వ్యక్తం చేశామని ఆయన వివరించారు. ప్రభుత్వం, పోలీసు అధికారులు ఈ విషయంలో పునారాలోచన చేసి తమ పట్ల సానుకూలంగా వ్యవహరించాలని, లేని యెడల రెండు రాష్ట్రాల్లో ధాన్యం రవాణాను నిలిపివేస్తామని హెచ్చరించినట్లు గుర్తు చేశారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విజయవాడ, నందిగామ నుంచి వచ్చిన రాయుడు పోలయ్య మాట్లాడుతూ సుబాబుల్ పండించే వారు కూడా రైతులేనని, తాము దేశ వ్యాప్తంగా అనేక రాష్ట్రాలకు సుబాబుల్ కర్రలు పంపుతున్నామని, మరి ఏ రాష్ట్రంలో కూడా తమ లారీలను అడ్డుకోవడం లేదని, కేవలం బసంతనగర్ వద్దనే ఈ పరిస్థితి తలెత్తిందని ఆయన అన్నారు. అధికారులు ఈ విషయంలో సహకరించాలని, లేని యెడల తాము రాష్ట్ర రవాణా శాఖ మంత్రిని కూడా కలిసి సమస్య పరిష్కారం కోసం చర్చిస్తామని ఆయన అన్నారు. పెద్దపల్లి లారీ ఓనర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు బారీ మాట్లాడుతూ సుబాబుల్ రైతుల పక్షాన తాము అండగా నిలబడుతామని, పోలీసు అధికారులు, ఇటు టోల్ ప్లాజా యాజమాన్యం లారీలను ఆపడం సమంజసం కాదని అన్నారు. రోజుల తరబడి లారీలను నిలిపివేయడం వల్ల తూకంలో నష్టం వస్తుందని, ఈ నష్టాన్ని ఎవరు భరిస్తారని ఆయన ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో స్థానిక లారీ అసోసియేషన్ నాయకులు యూనుస్ ఖాన్, చంద్రయ్య, పల్లె అశోక్‌తోపాటు ఆంధ్ర నుంచి వచ్చిన ఆర్ పోలయ్య, ఎన్.సాయిబాబు, ఎన్.అయన్న, పాపా రావు, భాను, బాలక్రిష్ణ, గిరి, మణికుమార్ తదితరులున్నారు.

# రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి ఈశ్వర్ - మెగా వైద్యశిబిరానికి విశేష స్పందన

**పెగడపల్లి - ప్రభాతవార్త :** రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం అని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. మండలంలోని బతికపల్లి గ్రామంలో ఐకెపీ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కోనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఎల్ఎమ్ కొప్పుల ట్రస్ట్ చైర్మన్ స్నేహలత అధ్వర్యంలో ఆశ్రయం హైండ్ ఆఫ్ హోప్ హైదరబాద్ వారి సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత మెడికల్ క్యాంపును ప్రారంభించి రోగులకు కంటి అద్దాలు, మందులు పంపిణీ చేశారు. మెగా వైద్య శిబిరానికి మంచి స్పందన లభించింది. చుట్టుపక్క గ్రామాల వారు సుమారు 2500 మంది పరీక్షలు చేయించుకున్నారు. సీయం సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహాకార సంఘం అధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కోనుగోలు కేంద్రం, షాధిఖానా పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ఈశ్వర్ మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం రైతుల శ్రేయాస్సు కోసం పని చేస్తుందని, రైతుల కోసం రైతు బంధు, భీమా, ప్రతి ఎకరానికి సాగునీరు, 24 గంటల ఉచిత విద్యుత్, వరి ధాన్యానికి మద్దతు ధర అందిస్తుందన్నారు. రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కోనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలన్నారు. దళారులను నమ్మి మోస పోవద్దన్నారు. అన్ని వర్గాల కోసం ఆసరా పెన్షన్, కళ్యాణలక్ష్మి, దళిత బంధు అమలు చేస్తున్న ప్రభుత్వం టిఆర్ఎస్ ప్రభుత్వం అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదనపు కలెక్టర్ బిఎస్ లత, జడ్పీటీసీ కాసుగంటి రాజేంధర్ రావు, ఎంపీపీ గోలి శోభ సురేంధర్



రెడ్డి, సహకార సంఘం చైర్మన్లు వోరుగంటి రమణారావు, మంత్రి వేణుగోపాల్, వైస్ ఎంపీపీ గాజుల గంగాధర్, రైతు బంధు మండల అధ్యక్షులు ఉప్పుగండ్ల నరేంధర్ రెడ్డి, బతికపల్లి సర్పంచ్ తాటిపర్తి శోభరాణి, నాయకులు ఇరుగురాల ఆనందం, కోరుకంటి రాజేశ్వర్ రావు, ఉప్పలంచ లక్ష్మన్, ఇనుగండ్ల కర్ణాకర్ రెడ్డి, లోక మల్లారెడ్డి, బండి వెంకన్న, ఆందె వెంకటేశం, తిరుపతి నాయక్, సాయిని రవి, మాదారపు కర్ణాకర్ రావు, బాలసాని శ్రీనివాస్ గౌడ్, ఆరెల్లి లక్ష్మీరాజం, ఇరుగురాల అజేయ్, షేక్ షకీల్, క్యాస మల్లారెడ్డి, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఆరోగ్యం ప్రభుత్వ బాధ్యత

- జిల్లాలో శానిటేషన్‌పై ప్రత్యేక దృష్టి - మంత్రి గంగుల కమలాకర్

**కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త :** ప్రజలందరి ఆరోగ్యం ప్రభుత్వ భాద్యత అని రాష్ట్ర బీసి సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. సోమవారం శాతవాహన అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటి (సుడా) కార్యాలయ ఆవరణలో సుడా పరిధిలోని ప్రధాన రహదారులు శుభ్రపరుచటకు ఆటోమెటిక్ స్వీపింగ్ వాహనాలను జిల్లా కలెక్టర్, ప్రజాప్రతినిధులతో కలిసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ... ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పాటే లక్ష్యంగా పారిశుద్యం పనులపై కోట్లాది రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం వెచ్చిస్తుందని తెలిపారు. జిల్లాలో సానిటేషన్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు, ప్రజాప్రతినిధులకు సూచించారు. కరీంనగర్ రూరల్ మండలం, కొత్తపల్లి మున్సిపాలిటిలో పారిశుద్ధ్య పనుల కోసం సుడా నిధులతో 1.64 కోట్లతో రెండు ఆటోమెటిక్ స్వీపింగ్ మిషన్ వాహనాలు కొనుగోలు చేసినట్లు వెల్లడించారు. పారిశుద్ధ్య పనుల కోసం ప్రభుత్వం ఎన్ని కోట్లు అయినా ఖర్చు చేస్తుందని తెలిపారు. డెంగ్యూ, విష జ్వరాలు ప్రబలకుండా జిల్లాను సుందరంగా, ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. శానిటేషన్ కోసం కరీంనగర్ మున్సిపల్





కార్పోరేషన్‌లో 5 వాహనాలు కొనుగోలు చేసి పారిశుద్ధ్య పనులు చేపడుతున్నామని తెలిపారు. సుడా పరిధిలోని ప్రధాన రహదారులు శుభ్రం చేయడానికి ఈ నూతన స్వీపింగ్ మిషన్ వాహనాలు ఉపయోగించనున్నట్లు పేర్కొన్నారు. ఈ స్వీపింగ్ మిషన్ ద్వారా గంటకు 6 కి.మీ నుండి 10 కి.మీ రోడ్లను శుభ్రం చేయవచ్చుని తెలిపారు. అనంతరం శాతవాహన అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటి చైర్మన్ జివి రామకృష్ణారావు మాట్లాడుతూ... కరీంనగర్ నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతాల్లో ప్రధాన రహదారులు శుభ్రం చెయ్యడానికి ఆటోమేటిక్ స్విపింగ్ వాహనాలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. తక్కువ సమయంలో ఎక్కువ రహదారులు శుభ్రం చేయవచ్చున్నారు. జిల్లా కలెక్టర్ ఆర్‌వి కర్ణన్ మాట్లాడుతూ... డెంగ్యూ, విషజర్వాలు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో పరిశుభ్రతపై పల్లె, పట్టణ ప్రగతి కార్యక్రమంలో ద్వారా అవగాహన కల్పించామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ సునిల్‌రావు, జిల్లా పరిషత్ చైర్మన్ కనుమల విజయ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్‌కుమార్‌గౌడ్, ఎఎంసి చైర్మన్ రెడ్డవేణి మధు, కొత్తపల్లి మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు, అదనపు కలెక్టర్ గరిమా ఆగర్వాల్, జెడ్పి సిఈవో ప్రియాంక, మున్సిపల్ కమిషనర్ సేవా ఇస్లావత్, ఎంపిపి తిప్పర్తి లక్ష్మయ్య, సుడా డైరెక్టర్లు, కార్పోరేటర్లు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో వచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించాలి

- ప్రజావాణికి 40 ధరఖాస్తులు
- జగిత్యాల జిల్లా కలెక్టర్ జి.రవి

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి వెంటనే పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ జి.రవి అధికారులను ఆదేశించారు. సోమవారం జగిత్యాల జిల్లా కేంద్రంలో స్థానిక ఐఎంఎ హాల్లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన 40 మంది ప్రజల సమస్యలకు సంబంధించిన ధరఖాస్తులను అదనపు కలెక్టర్లు బిఎస్ లత, అరుణశ్రీలతో కలిసి జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ప్రజల నుండి అందిన ధరఖాస్తులను వెంటనే పరిష్కరించుటకు సంబంధిత శాఖలకు కలెక్టర్ తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన ధరఖాస్తులను ప్రాధాన్యతతో వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులకు కలెక్టర్ సూచించారు.





# బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలి

- ఖాతాదారులను బ్యాంకు సిబ్బంది ఇబ్బంది పెట్టవద్దు
- జగిత్యాల జిల్లా కలెక్టర్ జి.రవి



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త:** ఖాతాదారులు బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఏమైనా సమస్యలు ఉంటే అబుడ్స్‌మెన్‌కు సమాచారం ఇవ్వవచ్చని జగిత్యాల జిల్లా కలెక్టర్ జి.రవి పేర్కొన్నారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా-ఇంటిగ్రేటెడ్ అంబుడ్స్ మన్‌స్కీం అవగాహన వారోత్సవాలు ప్రకటించిన తరుణంలో సోమవారం ఐఎంఎ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జి.రవి మాట్లాడుతూ ఖాతాదారులకు ఏ బ్యాంకులో నైనా సేవా పరమైన లోపాలు, ఇబ్బందులు ఉంటే సంబంధిత బ్యాంకు సిబ్బందికి గానీ, వెబ్సైట్‌లో గానీ, సంబంధిత బ్యాంకు టోల్‌ఫ్రీ నెంబర్‌కు గానీ ఫిర్యాదు చేయవచ్చని, చేసినా కూడా 30 రోజుల్లో సంతృప్తికరమైన సమాధానం , పరిష్కారం లభించని యెడల రిజర్వు బ్యాంకు అంబుడ్స్ మన్‌ని సంప్రదించి ఆ సమస్యలకు, ఇబ్బందులు పరిష్కరించుకునే అవకాశం ఉందని సూచించారు. అలాగే అంబుడ్స్ మన్ టోల్‌ఫ్రీ నెంబర్ 14448 ద్వారా కూడా ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. అలాగే ఆన్‌లైన్, డిజిటల్ లావాదేవీల పట్ల అవగాహన పెంచుకోవడమే కాకుండా ఈ మధ్య కాలంలో ఫోన్ కాల్ ద్వారా, ఓటిపి అపరిచితులతో పంచుకోవడం వల్ల జరుగుతున్న మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆయన అన్నారు. ఎవరైనా ఆన్‌లైన్, డిజిటల్ లావాదేవీల వల్ల మోసానికి గురైతే సకాలంలో 1930 టోల్‌ఫ్రీ నెంబర్‌ని సంప్రదించి వివరాలు తెలిపితే కోల్పోయిన డబ్బులు తిరిగి పొందే అవకాశం ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు బిఎస్ లత, అరుణశ్రీ, జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ పొన్న వెంకటరెడ్డితో పాటు పలువురు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులకు సత్వర పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి



**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :** ప్రజావాణికి వచ్చిన ఫిర్యాదులను సత్వర పరిష్కారం చూపలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అధికారులకు అదేశించారు. సోమవారం జిల్లా సమికృత కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో 28 ఫిర్యాదులను ప్రజల నుండి కలెక్టర్ అనురాగ్ జయంతి స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూ సమస్యలను ధరణి సమస్యలను రెవెన్యు అధికారులు క్షేత్ర స్థాయిలో విచారణ జరిపి ఫిర్యాదుదారులకు న్యాయం చేయాలని అన్నారు. ప్రజావాణి దరఖాస్తులకు అయా శాఖ అధికారులు సమన్వయతో సమస్యలను పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సత్యప్రసాద్, ఎన్ ఖీమ్యానాయక్, ఇంచార్జి డిఆర్ఓ శ్రీనివాస్ రావు, వేములవాడ ఆర్డీవో పవన్‌కుమార్ జిల్ల అధికారులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

- అదనపు కలెక్టర్ కుమార్ దీపక్



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ప్రజావాణిలో సమర్పించిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ కుమార్ దీపక్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కుమార్ దీపక్ ప్రజల నుంచి అర్జిలను స్వీకరించారు. ప్రజావాణి దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా వెంటనే పరిష్కరించాలని, తిరస్కరించిన పక్షంలో తిరస్కరణకు గల కారణాలను వివరంగా తెలుపుతూ అర్జిదారునికి అందజేయాలని సూచించారు. మొత్తం 69 దరఖాస్తు సోమవారం రాగా, పెన్షన్ మంజూరు కోరుతూ, ఉపాధి కల్పించాలని, భూ సంబంధిత సమస్యలపై ఎక్కువగా అర్జిలు వచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు, తదితరులున్నారు.